

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 22 మార్చి 2024 | 11పేజీలు




## నయనానందంగా..

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- పాల్గొన్న విప్ లక్ష్మణ్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్
- పట్టు వస్త్రాలు సమర్పించిన కలెక్టర్ యాస్మిన్ భాష

**సూర్య ధర్మపురి:**

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గోధూలి సుముహూర్తమున ఆలయ ప్రాంగణంలోని శేషప్ప కళావేదికపై పూలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక పైన ఆసీనులను చేసి స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.

2 లో..











## ఈనెల 28న..

# రాజన్న కళ్యాణం



- 27 నుంచి 5 రోజులు కళ్యాణోత్సవాలు
- ఏర్పాట్లు చేస్తున్న యంత్రాంగం

**సూర్య, వేములవాడ**

దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో స్వామివారి కల్యాణ మహెూత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు సన్నద్ధం అవుతున్నారు. అన్నిచోట్ల శివరాత్రి రోజున శివుడికళ్యాణం జరిపించడం సాధారణం.. కానీ వేములవాడ

(మిగతా 2లో)

# గ్రామాల పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం

- పారిశుద్ధ్యం మరింత మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు
- ఇందుకు యూనిసెఫ్ సహకారం తీసుకుంటాం
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2 లో..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



# మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత

- వేధింపులకు పాల్పడే వారిపై చట్ట పరిధిలో కఠిన చర్యలు
- రామగుండం సీపీ శ్రీనివాసులు



**సూర్య-గోదావరిఖని:**

రామగుండం కమిషనరేట్ పరిధిలో మహిళల భద్రత కు అధిక ప్రాధాన్యత ఇవ్వడం.. సమగ్ర పద్ధతిలో సత్వర, సమర్ధవంతమైన న్యాయ నిర్వహణ ద్వారా సురక్షితమైన

(మిగతా 2లో)

# ఈనెల 28న.. రాజన్న కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి)

క్షేత్రంలో మాత్రం మహాశివరాత్రి తర్వాతనే ఆలయంలో శివకళ్యాణం జరిపించడం ఆనవాయితీగా వస్తుంది. ఈనెల 27వ తేదీనుంచి బ్రహోత్సవాల పేరుతో ఐదు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేసేందుకు ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 28న స్వామివారి కల్యాణం నిర్వహించనున్నారు.

**కామదహనం.. శివకల్యాణం**

మహాశివరాత్రి రోజునే శివుడి కల్యాణం నిర్వహించడం అన్ని శైవాలయాల్లో ఉంటుంది. వేములవాడ రాజన్న ఆలయంలో మాత్రం శివరాత్రి తర్వాత శివకళ్యాణం చేయడానికి పలు కథలు ప్రచారంలో ఉన్నాయి. సృష్టికి మూలం శివుడు, ఆయన తపస్సులోనే ఉంటే సృష్టి జరుగదని భావించిన దేవతలు మన్మధుడి బాణంతో కోరికలు కల్పించాలనే ఆలోచనతో మన్మదుడు బాణం సంధిస్తాడు. తపోభంగంతో శివుడి ఆగ్రహానికి మన్మదుడు భస్మమవుతాడు. మన్మదుడి భార్య రతిదేవి వేదనతో శివుడిని పూజించగా రతిదేవికి, శివుడికి మాత్రమే భౌతికంగా మన్మధుడు కనిపించే వరం అందిస్తాడు.మన్మదభాణం కోర్కెలతో పార్వతిని పెళ్లిచేసుకుంటాడని సృష్టి మొదలవుతుందని శివపురాణంలో పేర్కొన్నారు. ఆలయంలో పూజా నియమాలను వైదిక స్మార్థ ఆగమాన్ని అనుసరించి నిర్వహిస్తారు. మహాశివరాత్రి, కామదహనం అనంతరం శివకళ్యాణం నిర్వహించడం అనాదిగా వస్తుంది. రాజన్న ఆలయంలో స్వామివారి కల్యాణం జరుగుతుంటే పలువురు జోగినులు, శివపార్వతులు, రాజన్నను వివాహమాడినట్లుగా ఊహించుకుంటూ పెళ్లిచేసుకోవడం కూడా వేములవాడలో కనిపిస్తుంది.

**ప్రత్యేక పూజలు ఇవీ...**

శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఈనెల 27 నుంచి 31 వ తేది వరకు రాజన్న బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 27వ తేదీన యాగశాల ప్రవేశం, వాస్తుహోమం, కలశ స్థాపన, అగ్నిప్రతిష్ఠ, బేరీపూజ, దేవతాహ్వా నము తదితర పూజలతో బ్రహోత్స వాలు ప్రారంభం కానున్నాయి. 28వ తేదీన ఆది దంపతులైన పార్వతీ రాజరాజేశ్వర స్వామివార్ల కళ్యాణం ఆలయం ప్రాంగణంలోని శ్రీ స్వామివారి కల్యాణ మండపంలో అభిజిత్ లగ్న సుముహుర్తాన కల్యాణం నిర్వహిస్తారు. సాయంత్రం ప్రధాన హెూమం, సప్తపది, లాజాహెూమములు, బలిహరణము, పెద్దసేవ ఊరేగింపులు నిర్వహిం చనున్నారు. 3వ రోజు తేదిన తీర్థరాజపూజ, ఆవాహిత మంటప దేవతారధన, హెూమం, దేవతార్చనలు పెద్దసేవలు నిర్వహిస్తారు. 4వ రోజు 30న ఉదయం ఏకాదశరుద్ర కలశ ప్రతిష్ఠ, రుద్రహవ నము, సాయంత్రం రథ ప్రతిష్ఠ, రథబలి, రథోత్సవములో భాగంగా పట్టణంలో స్వామివార్ల ఊరేగింపు ఉంటుంది. రాత్రి స్వామివారి కల్యాణ మంటపంలో శృంగార వసంతోత్సవము, హారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 31వ తేదీన యాగశాలలో పూర్ణాహుతి, ధర్మగుండంలో త్రిశూలయాత్ర, సాయంత్రం ఏకాదశ రుద్రావరణాలు, రాత్రి స్వామివారికి ఏకాంతో ఎవతో స్వామివారి కల్యాణోత్సవాలు ముగియనున్నాయి. కల్యాణం సందర్భంగా ఆర్జితో ఎవలు రద్దు పరుచనున్నారు. స్వామివారికి ప్రతిరోజు మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభి షేకములు నిర్వహించనున్నారు. శివపురాణ ప్రవచన కార్యక్రమాలు జరుపనున్నారు. వేడుకల కోసం ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో యాగశాల నిర్మాణం చేపట్టనున్నారు.

# గ్రామాల పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఇందుకు పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో చేపడు తున్న యూనిసెఫ్ కార్యక్రమాలపై గురువారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో యూనిసెఫ్ ప్రతినిధుల బృందంతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను కలెక్టర్ కు అందించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు అనేక కార్యక్ర మాలను చేపడుతున్నామని వారు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కోసం భీమా కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నా మని పేర్కొన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తామని చెప్పారు. ఆయా కార్యక్రమాలు గ్రామాలకు మరింత చేరువయ్యేలా యూనిసెఫ్ సహకారం తీసుకుంటామని తెలిపారు. ఆ సంస్థ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసే అంశంపై ప్రజలకు విస్తృతంగా అధికారులు అవగాహన కల్పించాలని సూచిం చారు. కొత్తపల్లి, చొప్పదండి మున్సిపాలిటీల్లో తడి, పొడి చెత్త వేరు చేసే అంశంపై యూని ఫామ్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బాలికలకు భద్రత కల్పించడంతో పాటు ఆత్మస్థైర్యం పెంచేలా ప్రభుత్వ పాఠశాలల్లో స్నేహిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తున్నదని, బాలికలు ధైర్యంతో ముందుకెళ్తున్నారని తెలిపారు. ఆపద సమ యంలో అధికారులకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ సూచించారు. రానున్న రోజుల్లో యూనిసెఫ్ సంస్థ గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఆ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున తగిన సహాయ సహకారాలు అంది స్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ జిల్లాలో పచ్చదనం పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందుకు యూనిసెఫ్ సంస్థ సహకారం కూడా అవసరమని చెప్పారు. అంతకుముందు యూనిసెఫ్ ప్రతినిధుల బృందం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జోగయ్య పల్లెను సందర్శించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. యూనిసెఫ్ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించారు. పనులు బాగా చేపట్టారని అధికారులను అభినందించారు. ఈ సమావేశంలో యూనిసెఫ్ ఢిల్లీ ప్రతినిధి కౌశికి బెనర్జీ, వాష్ స్పెషలిస్ట్ అరలికట్టి వెంకటేశ్, సిపిఓ మురళీకృష్ణ, కొండవీటి పనింద్ర, జిల్లా సంక్షేమ అధికారి ఎం సరస్వతి, యూనిసెఫ్ సమన్వయకర్త కిషన్ స్వామి, డిసిపిఒ శాంత, సఖి అడ్మినిస్ట్రేటర్ లక్ష్మి, రోహిణి, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నయనానందంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన వేలాది మంది భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తమ మొక్కులు చెల్లించు కున్నారు. ఈ కార్యక్రమానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, డిసిసి చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సంగి సత్యమ్మ, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు



వేముల రాజేష్, కమిటీ సభ్యులు జక్కు రవీందర్, ముత్తినేని మల్లేష్, రాం దేని మొగిలి, స్తంభంకాడి గణేష్, లశెట్టి సుజాత నందయ్య స్వామి, రాపర్తి సాయికిరణ్, వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

**నరసింహుని కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన కలెక్టర్ యాస్మిన్ భాష**

**సూర్య ధర్మపురి:**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసి ంహస్వామి క్షేత్రంలో ఈనెల 20 నుండి జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవానికి జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, తలం బ్రాలు సమర్పించారు. బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన స్వామివారి కళ్యాణ మహో త్సవానికి ప్రభుత్వ ప్రతినిధిగా కలెక్టర్ యాస్మిన్ భాష ఆలయ సాంప్రదాయ పద్ధతిలో తలపాగ చుట్టుకొని నుదుటిన తిలకంతో స్థానిక ఇసుక స్తంభం నుండి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తలపై పెట్టుకొని కాలినడకన దేవాలయాన్ని చేరు కున్నారు. దేవస్థాన సాంప్రదాయం ప్రకారం మం గళ వాయిద్యాలతో వేదమంత్రాలు మధ్యన వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అర్చకులు, వేద పండితులు వేదమంత్రాలు పఠిస్తుండగా స్తుండగా ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామి వారికి తలం బ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామి వారిని దర్శించుకుని ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచన మంట పంలో అర్చకులు వారిని శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని, ప్రసాదాన్ని, అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈఓ సంకటాల శ్రీనివాస్, వేద పండితులు బొజ్జ రమేష్, అర్చ కులు నంబి శ్రీనివాస్, బొజ్జ సంతోష్, సీనియర్ అసి స్టెంట్ అలువాల శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కు అధిక ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

న్యాయాన్ని అందించడం ద్వారా మహిళల్లో ఎక్కువ భద్రతా భావాన్ని పెంపొందించడం జరుగుతుందని ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ హెూమ్ అఫైర్స్ సూచనలు, ఆదేశాల మేరకు మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు, వేధింపులకు గురి చేసిన వారిపై చట్ట పరిధిలో కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రయాణాల్లో, పని స్థలాల్లో, ఇతర చోట్ల మహిళలకు ఎదురయ్యే వివిధ రకాల వేధింపుల నుండి రక్షణ కోసం షి టీమ్స్ బృందాలు అన్ని వేళలా అందుబాటులో ఉండడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదులు తీసుకోవడం మొదలుకొని వారికి న్యాయం జరిగే వరకూ మొత్తం ప్రక్రియలో బాధితుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. బాధితులకు నిత్యం అండగా ఉంటూ వారిలో ధైర్యం నింపేందుకు పోలీసులు కృషి చేయడం జరుగుతుందని, మహిళలు ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు నేరుగా షీ టీం బృందాలను కలిసి ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేదని చెప్పారు. డయల్ 100, వాట్సాప్, క్యూఆర్‌కోడ్ తదితర అనేక విధానాల్లో ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. మహిళలు, పిల్లల పట్ల నేరాలు ఎక్కువగా జరుగుతుండడంతో ముందస్తు చర్యల్లో భాగంగా కొన్ని ప్రాంతాల్లో షీ టీమ్స్ ప్రతిరోజూ తనిఖీలు నిర్వహించడం తోపాటు, నిఘా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఆడపిల్లలు, మహిళలను వేధించినా, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, తిట్టినా, వారి ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసినా, సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేసినా, మిత్రులకు షేర్ చేసినా తీవ్రమైన నేరంగా పరిగణించి కఠిన శిక్షలు పడడంపై షీటీమ్స్ కళాశాలల్లో, స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఒకవేళ నిందితుడు మైనర్ అయితే అతని తల్లితండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని, అయినా వారిలో మార్పు రాకపోతే చట్ట పరిధిలో కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. ఈ ఏడాది ఇప్పటివరకు 15 మంది అమ్మాయిలు రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం వారిని ఆశ్రయించగా వారిని వేధించిన వారిని పట్టుకుని వారిలో కొంతమంది పై కేసులు నమోదు చేయగా, కొంతమందిని కౌన్సిలింగ్ చేసి బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద మోటార్ సైకిల్ ల పై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ అమ్మాయిల ను ఈవిటీజింగ్ చేస్తున్న 12 మందిని ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వారి వద్ద నుండి ఏడు మోటార్ సైకిల్స్ స్వాధీనం చేసుకొని వారిపై పెద్దపెల్లి, మంచిర్యాల, సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మహిళలు వేధింపులకు గురైతే వెంటనే డయల్ 100, షీ టీం నెంబర్ 6303923700 ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వాలని, మహిళ వివరాలు అత్యంత గోప్యంగా గోప్యంగా ఉంచడం జరుగు తుందని పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు మరో మారు స్పష్టం చేశారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**- మానసిక ఉల్లాసం,పోటీ తత్వంక్రీడలతో పెంపు**

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.**

**సూర్యరాయికల్**

క్రీడల్లో గెలుపు,ఓటములు సహజం అని,మానసిక ఉల్లాసం,పోటీ తత్వం క్రీడలతో పెంపొందుతాయని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ మండలం లోని అల్లీపూర్ గ్రామంలో అల్లి పూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 3 క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమం జరిగింది.దీనిలో విజేత గా నిలిచిన ముఖీద్ చాలెంజర్స్ ,రన్నర్ గా నిలిచిన మ్యాలపు మురళి కింగ్స్ టీం లకు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ బహుమతులు ప్రదానం చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అని,నేటి సమాజం లో విద్య తో పాటు క్రీడలు చాలా ముఖ్యం అన్నారు.గత తెలంగాణ ప్రభుత్వం కేసిఆర్ నాయకత్వం లో క్రీడలకు పెద్ద పీట వేశారని,గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ప్రతి గ్రామానికి క్రీడా మైదానం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.మండలం లో 24 క్రీడా మైదానాలు ఏర్పాటు చేశాం అని,ప్రతి గ్రామానికి క్రీడా పరికరాలు,జెర్సీ లు ఇవ్వడం జరిగిందన్నారు. క్రీడా మైదానం విషయం లో గ్రామ సభ ద్వారా ప్రజలు యువకులు ఏకాభిప్రాయానికి రావాలి అన్నారు.ప్రతి ఒక్క యువకుడు జీవితం లో సాధించాలి అని తపన ఉండాలని,యువత చెడు అలవాట్లు రానీయకుండా ఆలోచన చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ రాజ లింగం,ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్,కో ఆప్షన్ సభ్యులు ముఖీద్,ఉప సర్పంచ్ సాగర్ రావు,గ్రామ శాఖ అధ్యక్షులు రత్నాకర్ రావు,యూత్ అధ్యక్షులు ప్రశాంత్,నాయకులు గోపి,ప్రవీణ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు

## - ఎస్.ఓ.ఎఫ్. అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్లో బంగారు పతకాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు నేటి పోటీ ప్రపంచంలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నటువంటి సైన్స్ పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలోని విషయాలను విద్యార్థులకు సమగ్రంగా తెలియజేయాలని తద్వారా సైన్స్ పట్ల అవగాహన పెరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ విభాగంలో పలు విషయాలను నేర్చుకొని పనులను, చదువును సులభంగా నేర్చుకునే విధానాన్ని అలవర్చుకోవాలని తెలుపుతూ ప్రతి ఒక్కరికి సైన్స్ పట్ల కనీస అవగహన ఉండాలని ఎందుకంటే నేటి తరంలో పోటీ పరీక్షలలో సైన్స్ ఆధారిత



అంశాలకు ప్రత్యేకమైన స్థానం ఉన్నదని కావున ప్రతి ఒక్కరు అంశాల పట్ల శ్రద్ధ వహించి సాధన చేయాలని కోరారు.విద్యార్థులకు పాఠశాల ప్రణాళికలో భాగంగా ప్రతి వారానికి ఒకసారి సైన్స్ అంశాల పట్ల అవగాహన కల్పించడానికై, పట్టు సాధించడానికై పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి వివిధ దశల్లో పోటీ పరీక్షల సంస్థల వారు నిర్వహించే పోటీ పరీక్షలకు ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో హర్యానాకు చెందిన ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన ఎనఎఫ్ వారు నిర్వహించినటువంటి అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు కె.హావిష్ తేజ, ఎ.విహాన్ కృష్ణ, మెహర్, 3వ తరగతి, జి. జోయల్ డేవిస్, 4వ తరగతి, డి.చంద్రహాస్, కె.రిత్విక్ రెడ్డి, జి.ప్రహాస్ మోహన్, 5 వ తరగతి, శివ స్మరన్, బి. సాయి హర్షిత్, 6 వ తరగతి, తదితర విద్యార్థులు బంగారు పతకాలు సాధించారని హర్షం వ్యక్తం చేసారు.విద్యార్థులకు పుష్పగుచ్ఛాలను అందజేసి భవిష్యత్తులోను మరిన్ని ఉన్నత విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య చొప్పదండి**



రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు చొప్పదండి, రుక్మాపూర్ లో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పొన్నం మొదటి సారి కరీంనగర్ నుండి ధర్మపురి పర్యటన కు వెళ్తున్న నేపథ్యంలో చొప్పదండి రుక్మాపూర్ లో సీనియర్ నాయకులు ముద్దసాని రంగన్న ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికిన అనంతరం శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి పక్షాల కుట్రలను ఎప్పటికి అప్పుడు తిప్పి కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న,మాజీ సర్పంచ్ చిలుక లింగయ్య,నీరుమెట్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట లో పత్తి ధర 7750

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు గురువారం 63 వాహనాలలో 843 క్వింటాల విడిపత్తిని విక్రయించడానికి రైతులు తీసుకువచ్చారు నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన వ్యాపారులు గరిష్టధర 7750 కనిష్ట ధర 7000 మోడల్ ధర 7600 రూపాయలతో కొనుగోలు చేశారు సంచుల్లో పత్తికి గరిష్ట ధర 6500 కనిష్టధర 6000 మోడల్ ధర 6000 రూపాయలతో కొనుగోలు చేశారు

# జెసిపి లతో అక్రమంగా వాగు ఇసుక తోడుతున్న ఇసుక దందా వ్యాపారులు

**సూర్య శంకరపట్నం**





మండల కేంద్రంలోని కేశవపట్నం పోలీస్ స్టేషన్ ఎదురుగా కేశవపట్నం జంపన్న వాగులో అక్రమంగా ఇసుక మాఫియా దళారులు జెసిపిలతో ఇసుకను కుప్పలు కుప్పలుగా పోసి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ నగదు రూపంలో డబ్బులను సొమ్ము చేసుకుంటున్న ఇసుక దందా వ్యాపారులు. ఈ వాగు ఇసుక ప్రధాన రహదారిపై తరలిస్తున్న మాఫియా దళారులను ఏమాత్రం పట్టించుకోని పోలీసు అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న మైనింగ్ అధికారులు. వాగును గుంతలు చేయడం వల్ల వాగు పరిసరాల చుట్టూ ఉన్న రైతులు వాపోతున్నారు.

# సైదాపూర్లో ఘనంగా చందా సాహితి జన్మదిన వేడుకలు

**సూర్య సైదాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా సైదాపూర్ సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చందా శ్రీనివాస్ కూతురు చందా సాహితి జన్మదిన వేడుకలను సైదాపూర్ మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద చందా శ్రీనివాస్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.చిన్నారులకు స్వీట్లు,వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెన్నంపల్లి సింగిల్ విండో చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి,వెన్కేపల్లి ఎంపిటిసి సభ్యుడు జంపాల సంతోష్ లు మాట్లాడుతూ చందా సాహితీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేసే శక్తిని సాహితికి ఇవ్వాలని కోరారు.సోషల్ మీడియాలో చందా సాహితికి పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కామినేని వీరేశం,దుద్దెనపల్లి మాజీ సర్పంచ్ తాటిపల్లి యుగంధర్ రెడ్డి,తాటిపెల్లి జితేందర్ రెడ్డి,నెల్లి పోచయ్య,మాజీవార్డు మెంబర్ పోశెట్టి అజయ్,పోశెట్టి నరేష్,గుల్ల శ్రీకాంత్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళలకు అండగా షీటీం

## - కరీంనగర్ రూరల్ ఏసిపి వెంకటరమణ





**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు కరీంనగర్ రూరల్ ఎసిపి ఆధ్వర్యంలో గురువారం తిమ్మాపూర్ మండలం లోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు షీ టీమ్ ఉపయోగాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఉమెన్ షీ టీమ్ సీఐ శ్రీలత హాజరై మాట్లాడుతూ.. నేటి కాలంలో బాలికలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఒంటరిగా ప్రయాణిస్తున్న సమయంలో ఏదైనా సమస్యను మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ను సంప్రదించాలని సూచించారు. ఎసిపి వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో చిన్న వయసులోనే ప్రేమ అనే ట్రాక్ లో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దాని వలన అటు తల్లిదండ్రులు వారి కుటుంబ సభ్యులు తీవ్రంగా కుంగిపోవాల్సి వస్తుందని దయచేసి విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.. ఏదైనా మగవారి నుండి లైంగికంగా వేధించడం గాని ఇబ్బంది పెట్టడం గాని భయపెట్టడం గాని చేస్తుంటే ధైర్యంగా షీ టీంను సంప్రదించాలని తెలిపారు.. మహిళలు, విద్యార్థినులు ఆపద సమయంలో డయల్ 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712670759 ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎలాంటి వేధింపులకు గురైన అమ్మాయిలు మౌనంగా భరించవద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సిఐ స్వామి, ఎస్ఐ చేరాలు, పోలీస్ సిబ్బంది, కళాశాల జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారం చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బీఆర్ఎస్ నాయకుడు సర్దార్ రవీందర్ సింగ్ మీద అసత్య ప్రచారం చేసిన HM TV యాజమాన్యం మీద చర్యలు తీసుకో వాలని కరీంనగర్ లో ఒకటోవ టౌన్లో పిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ HM TV వారు నా మీద వ్యక్తి గతంగా కక్షతో స్వంత కథనాలను HM TVలో ప్రసారం చేస్తున్నారని వారు అన్నారు. ఈ వార్తను ప్రసారం చేసిన HM TV వారి పైన ఈరోజు ఒకటోవ టౌన్ లో పిర్యాదు ఇవ్వడం జరిగింది HM TV వారి పైన అవసరమైతే న్యాయ పరంగా కూడ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, పొన్నం అనిల్ గౌడ్, పెద్దెల్లి శేఖర్ తదితరాలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన లారీ



## - త్రుటిలో తప్పిన ప్రమాదం....

**సూర్య శంకరపట్నం 02**

ఆర్టీసీ బస్సును వెనుక నుంచి లారీ ఢీ కొట్టిన ఘటన శంకరపట్నం మండలం లో గురువారం జాతీయ ప్రధాన రహదారిపై జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కరీంనగర్ 1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హుజురాబాద్ నుంచి కరీంనగర్ వైపు వస్తోంది. కేశవపట్నం గ్రామ శివారుకు రాగానే వెనకాలే హుజురాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ బస్సు వెనకాల హఠాత్తుగా ఢీ కొనడంతో , బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణీకులు భయానికి లోనయ్యా రు. త్రుటిలో పెను ప్రమాదం తప్పిందన్నారు. కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఆర్టీసీ బస్సు డ్రైవర్ లారీ డ్రైవర్ పై ఫిర్యాదు చేయగా సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించిన పోలీసులు లారీ డ్రైవర్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కేశవపట్నంలో రంజాన్ పండుగకు ముస్తాబైన జామెమజిద్

## - రంజాన్ నెలలో రోజా ఉపవాస దీక్షలు.

**సూర్య శంకరపట్నం**



ముస్లింల పవిత్రమసం రంజాన్ నెల ఈ నెల.12 నుంచి (ప్రారంభంమైనది ముస్లింలు అందరు ఈ నెలలో కఠోర నియ మములలో కూడినటు వంటి రోజా ఉపవాస దీక్షలు నెలరోజులపాటు పాటించడం జరుగుతుంది. ఉదయం : 5 గం.ఎల నుంచి సాహెరి ద్వారా ప్రారంభించి ఉమ్ము మింగకుండా వచ్చి మంచినీరు ఎలాంటి అల్పాహారం అన్న పానీయాలు సేవించకుండా దీక్ష చేపడతారు. సాయింత్రం 6-33 నీమంషాలవరకు ఉపవాస దీక్ష ఇస్తారు ద్వారా దీక్ష విరమించి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టడం జరుగుతుంది. ప్రతిరోజు రాత్రి 8-15?లకు ఇషా నమాజు తరువాత ప్రత్యేక తరవీనమాజ్ (ఖరన్ (గందపటనం) ద్వారా ప్రత్యేకగురువు అయినటువంటి" హఫిజ్ "సాబ్ ద్వారా చేయడం జరుగుతుంది. రంజాన్ నెల 26 వతేదిన ప్రత్యక జాగరణ షబ్-ఎ-ఖదర్ నిర్వహించు కోని ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టడం జరుగుతుంది, రంజాన్ నెల ముగిసి షవ్వల్ నెల మొదటి రోజున రంజాన్ పండుగ (ఈదుల్ ఫితర్) నిర్వహించుకోవడం జరుగుతుంది.


సూర్య ప్రతి దినపత్రిక
www.suryaa.com




# కమనీయం రమణీయం.. శివపార్వతుల కళ్యాణం

**- అంగరంగ వైభవంగా వార్షికోత్సవ వేడుకలు. - ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామంలోని విశ్వేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణాన్ని కన్నుల పండువగా కమనీయ రమనీయంగా ఘనంగా నిర్వహించారు. ఆలయ ఏడవ వార్షికోత్సవ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ లు శివపార్వతుల కళ్యాణాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ లను గ్రామ పురోహితులు నిట్టూరి సతీష్ శర్మ తోపాటు గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ పురోహితులు నిట్టూరి సరిత సతీష్ శర్మ ఆధ్వర్యంలో ఉదయము నుండి రుద్రాభిషేకము, అర్చనలు, హెూమాలు, అభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలు, శివపా ర్వతుల కళ్యాణం వేదమంత్రోచ్ఛరణలతో కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వాదం అందిం చారు. నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు అకినేపల్లి ప్రభావతి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజన వేన సదయ్య,మాజీ సర్పంచులు లంక రాజేశ్వరి,జక్కే రవీందర్, మాదాసి సతీష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాసర్ల సాగర్ రెడ్డి నాయకులు కూనారపు రమేష్, ఎరబాటి రవి, పంజాల సురేష్, బసవత్తుల జ్ఞానేంద్ర చారి, రేండ్ల నగేష్, కాసర్ల శ్రీధర్ రెడ్డి, కాసర్ల వీరారెడ్డి, ఉప్పల రమేష్, కామెడీ రాజిరెడ్డి, మోడెం వెంకటేష్ ,రాజేష్, రాకేష్ ,సంతోష్, రాయమల్లు, రాజబాబు, సమ్మయ్య, అనిల్, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









## ఇంటి పన్ను వసూళ్లలో వంద శాతం లక్ష్యంగా పని చేయాలి..

**- జిల్లా పంచాయతీ అధికారి ఆశలత**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

గ్రామాల్లో ఇంటి పన్ను లు బకాయి లేకుండా వసూళ్లను మార్చి 26 లోపు వంద శాతం లక్ష్యం గా పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశలత అన్నారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశం లో డిపిఓ మాట్లాడారు. వేసవి దృష్ట్యా మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి అందేలా చూడాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో రిజిస్టార్‌లో పనుల రికార్డులు తప్పక నమోదు చేసుకోవాలన్నారు. పి డి ఈ ఐ ఆన్లైన్ ఎంట్రీ, సి.సి. చార్జీలు , లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున, నిబంధనలు తప్పక పాటించాలని అన్నారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి, ట్రాక్టర్ల ద్వారా తడి పొడి చెత్తను వేరుగా తరలించాలని అన్నారు. అలాగే పిల్లల సందడి కార్యక్రమం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసగౌడ్, పెద్దపల్లి , కమాన్పూర్ మండల పంచాయతీ అధికారులు, యూ. సుదర్శన్, శేషయ్య సూరి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బ్రాహ్మణ కమిటీలో పి శ్రీనివాసమూర్తి, నిట్టూరి అంబరీష్ శర్మలకు చోటు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రాష్ట్ర బ్రాహ్మణ అర్చక సమాఖ్య కమిటీలో పెద్దపల్లికి పలు కీలక పదవులు అప్పజెప్పి పెద్ద పీట వేశారు. గురువారం హైదరాబాదులోని తిలక్ నగర్ ఎండోమెంట్ సారస్వత భవనంలో జరిగిన తెలంగాణ ధూప దీప అర్చక సంఘం రాష్ట్ర కార్యవర్గం నిర్మాణంలో భాగంగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు టి శ్రీనివాసమూర్తి ని రాష్ట్ర అధికార ప్రతినిధిగా, కాల్వ శ్రీరాంపూర్ మండలానికి చెందిన నిట్టూరి అంబరీష్ శర్మ ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమావేశంలో ఎన్నికైన బ్రాహ్మణ అర్చక సంఘం నాయకులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఎన్నిక రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ ,ప్రధాన కార్యదర్శులు వెంకటాద్రి స్వామి, ప్రసాద్ శర్మ, కోశాధికారి హరికిషన్ లతోపాటు 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణ అర్చకుల సమస్యల సాధన కోసం కలిసికట్టుగా పోరాడుతామన్నారు. పౌరోహిత్యం అర్చకత్వం బ్రాహ్మణ వైది కులవృత్తిగా పనిచేసే వారిని గుర్తించి పేద బ్రాహ్మణులకు పెన్షన్ డబుల్ బెడ్ రూములు మంజూరు తదితర సమస్యలు సాధించేవరకు కలిసికట్టుగా పోరాడుతామని పేర్కొన్నారు. అర్చకుల సమస్యలు ఉద్యోగ భద్రత కనీస వేతనం తదితర విషయాలపై అదే విధంగా ప్రతినెల సరైన సమయంలో వేతనాలు చెల్లించే విధంగా రాష్ట్ర అధికారులకు విన్నవించినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నలుమూలల నుండి 30 మూడు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, సువర్ణ రాజేందర్ శర్మ, శ్రీధర్ శర్మ, శ్రవణ్ శర్మ , శ్రీనివాసచార్యులు, శ్రీనివాస శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ గా తాళ్ల తిరుపతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామ పంచాయతీ పరిధిలోని తెనుగు పల్లె గ్రామానికి చెందిన తాళ్ళ తిరుపతి డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, మత్స్యకారుల అభివృద్ధికి పాటుపడుతానని వెల్లడించారు. తన నియామకానికి ప్రధానంగా కృషి చేసిన కమాన్ పూర్, రామగిరి మండలాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులకు, సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జిల్లా మత్స్యకార పారిశ్రామిక సంఘం డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికవడం పట్ల జిల్లాలోని మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు.

## సరిహద్దు చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన మంథని ఆర్డిఓ హనుమా నాయక్

**సూర్య మంథని**




లోక్ సభ ఎన్నికలలో బాగంగా మంథని మండలం ఎక్లాస్పూర్ లో ఏర్పాటుచేసిన జిల్లా సరిహద్దు చెక్ పోస్టు ను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్.డి.ఓ మంథని హనుమా నాయక్ తనిఖీ చేసి చెక్ పోస్టు సిబ్బందికి తగు సూచనలు జారీ చేసారు. చెక్ పోస్ట్ లో నియమించబడిన సిబ్బంది విధులలో అశ్రద్ద వహిస్తే నిభందనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతీ 8 గంటలకు ఒక టీం చొప్పున మొత్తం (3) టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి టీం లో ఒక మేజిస్ట్రేట్ స్థాయి అధికారి, ఒక హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు పోలీసు కానిస్టేబుల్ లను, 1 ఫారెస్ట్, 1 అబ్కారి పోలీసు కానిస్టేబుల్ లను షిఫ్ట్ వారిగా నియమించడం జరిగిందని తెలిపారు. భద్రతా నిమిత్తమై ప్రతీ చెక్ పోస్ట్ లో సి.సి. టి.వి. కెమెరాలను అమర్చడం జరిగిందని తెలిపారు. చెక్ పోస్ట్ సిబ్బంది జిల్లా సరిహద్దు నుండి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని మరియు రూ. 50,000 నగదు కంటే ఎక్కువగా ఉంటె సీజ్ చేయాలని, సీజ్ చేసిన నగదుకు రసీదు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. రూ. 10 లక్షల నగదు కంటే ఎక్కువ నగదు లభ్యమైనచో ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ వారికి సదరు నగదు ను అందజేసి కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సీజ్ చేసిన నగదుకు తగు ఆధారాలు, రసీదులు చూపినచో నిభంధనల క్రమము నగదు రిలీస్ చేస్తామని తెలిపారు. సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద లిక్కరు అక్రమ రవాణా చేస్తే వెంటనే సీజ్ చేసి నిభందనల మేరకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు. చెక్ పోస్ట్ లలో నియమించబడిన సిబ్బంది 24 గంటలు చెక్ పోస్ట్ లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది సదరు చెక్ పోస్ట్ ల వద్ద త్రాగు నీటి సౌకర్యం, పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలన

**సూర్య -పెద్దపెల్లి రూరల్**

మండలంలోని ములసాల గ్రామంలో గురువారం ఉపాధి హామీ లో జరుగుతున్న చెరువు పూడిక పనులను పంచాయతీ కార్యదర్శి రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒకరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరాజు తదితరులు ఉన్నారు.



## ఆన్లైన్ ద్వారా విటిసి, ఐఎంఇ, పీఎంఈ చేయుట కొరకు అవగాహన



**సూర్య, సెంటినరీకాలనీ**

సింగరేణి హెచ్. ఆర్. డి విభాగం వారి ఆధ్వర్యంలో ఆర్జీ-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని గనులలో, విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులకు ఎం.వి.టి.సి ట్రైనింగ్, మెడికల్ లో ఐ.ఎం.ఇ, పి.ఎం.ఇ కొరకు వెళ్లేటప్పుడు ఇచ్చే రిక్విజేషన్ (అభ్యర్థన) రాతపూర్వకంగా కాకుండా ఆన్లైన్ ద్వారా ఇవ్వడానికి అవగాహన మరియు ట్రైనింగ్ కార్యక్రమాన్ని గురువారం జిఎం కార్యాలయం నందు కార్పొరేట్ ఐ.టీ విభాగం డి.జీ.ఎం హరి శంకర్ నిర్వహించారు. ఇందులో ఆర్జీ-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనుల, విభాగాల సంబంధిత అధికారులు, ఉద్యోగులకు పి.పి.టి ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎం.వి.టి.సి లో ట్రైనింగ్, మెడికల్ ఐ.ఎం.ఇ, పి.ఎం.ఇ ల కోసం పంపించే ఉద్యోగులకు ప్రస్తుతం రిక్విజేషన్ ద్వారా పంపించడం జరుగుతుందని, దానిని ఇకముందు ఆన్లైన్ ద్వారా పంపించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగినదని, దాని కోసం ఈ అవగాహన సదస్సు మరియు ట్రైనింగ్ ను నిర్వహించడం జరుగుతుందని, ఇకముందు అందరూ కూడా ఆన్లైన్ ద్వారానే పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ అధికారి సిహెచ్. వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డాక్టర్ వి.కళ్యాణ్ చక్రవర్తి, ఎంవిటిసి మేనేజర్ మల్లన్న, సేఫ్టీ అధికారులు ఆసిఫ్ యాసిన్, రవీందర్, ఐటీ అధికారులు ఆర్.రాజేశ్వరి, నాగ దీప, రిష్మ, డివైపిఎంలు వి.సునీల్ ప్రసాద్, హరీష్, సీనియర్ పిఓ లు పి.రాజేశం, బి.మురళి, ఎల్.రవిచంద్ర, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, లతో పాటు వివిధ గనుల, విభాగాల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## న్యాయశాఖ కార్యదర్శి కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన రేండ్ల తిరుపతి ఇటీవల న్యాయశాఖ కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టగా గురువారం కలవచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామానికి చెందిన తిరుపతి ఉన్నత పదవులలో ఉండటం చాలా సంతోషకరమని, గ్రామానికి ఎంతో గర్వకారణమన్నారు . గ్రామ యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# అన్ని వర్గాల ప్రజా సంక్షేమానికి మోది గ్యారెంటీ

**- జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య, హుజురాబాద్ రూరల్**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజా సంక్షేమానికి మోదీ గ్యారంటీ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం సింగపూర్ లో లాభార్ధి సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పలువురు లబ్ధిదారులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం దేశం అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. ప్రధానంగా పేదలు, యువత,



రైతులు, మహిళలు అభివృద్ధి చెందే విధంగా బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ఆత్మ నిర్భర్ భారత్, వికసిత్ భారత్ లక్ష్యంగా విశ్వ గురువుగా దేశాన్ని మార్చడానికి ప్రభుత్వం అడుగులు వేసిందని అన్నారు. జమ్మూ కాశ్మీర్ ఆర్టికల్ 370, అయోధ్య రామ మందిరం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్, త్రిబుల్ తలాక్ రద్దు, డిజిటల్ కరెన్సీ, కరోనా వ్యాక్సిన్, చంద్రయాన్ – 3, మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులంతా అండగా మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాముల కుమార్, పారిపెల్లి కొండాల్ రెడ్డి, పథకాల నారాయణ రెడ్డి, మేడవేణి కుమార్, కేశవేణి మోహన్, ముష్కర ప్రదీప్, రఘు వర్మ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ పైపులో నాగుపాము

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామంలోని మినిరల్ వాటర్ ప్లాంట్ పైపులో నాగుపాము వెళ్ళింది. వాటర్ ప్లాంట్ యజమాని నాగుపామును చూసి వెంటనే గ్రామ పంచాయితీ లో పని చేసే కార్మికుడు ఎన్. సంపత్ కు నాగుపాము సమాచారం అందించారు. సంపత్ ప్లాంట్ వద్దకు చేరుకొని పైపు నుంచి నాగుపాము ను బయటకు తీసే ప్రయత్నం చేస్తుండగా పొడవుగా ఉన్న పాము రహదారిపైకి వచ్చింది. గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. సంపత్ పామును డబ్బాలోకి పంపించి కండువా డబ్బాపై కప్పి గ్రామ శివారులోకి సురక్షంగా బయట వదిలి పెట్టారు.

## ఖేలో ఇండియా ఎంపికకు హైదరాబాద్ కు వెళ్లిన క్రీడాకారులు



**సూర్య, హుజురాబాద్**

ఖేలో ఇండియా క్రీడల్లో పాల్గొనే క్రీడాకారుల ఎంపిక కోసం గురువారం హుజురాబాద్ పట్టణానికి చెందిన పలువురు హాకీ క్రీడాకారులు హైదరాబాద్ కు తరలి వెళ్లారు. గురువారం హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ ఎంపిక ఉండడంతో హుజురాబాద్ హాకీ క్లబ్ నుండి 25 హాకీ క్రీడాకారులు కోచులతో కలిసి తరలి వెళ్లారు.

## ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిమాన

**సూర్య జమ్మికుంట**

వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు జమ్మికుంట పట్టణలో ఉన్న చిరు వ్యాపారులు హెూల్ సేల్ షాపులు , ఫంక్షన్ హాల్స్ రెస్టారెంట్స్ వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించిన 120 మైక్రాన్స్ కన్నా తక్కువ మందం ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని ఆదేశించారు జమ్మికుంట పట్టణములో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను వాడినట్లయితే 5000 – 50000 రూపాయల వరకు జరిమానా విధించబడునని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించడం ద్వారా అనారోగ్యం బారిన పడతామని ప్లాస్టిక్ కవర్ల వాడకుండా క్లాత్ సంచులు వాడాలని పలు సూచనలు చేసారు.

## బైక్ మెకానిక్ లకు పోలీసుల అవగాహన

**- బైక్ సైలెన్సర్స్ మార్చాకూడదని సూచనలు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





కరీంనగర్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ కొరకు చర్యలు చేపట్టారు. ఇటీవల యువత కరీంనగర్ రోడ్లపై బైక్ సైలెన్సర్స్ మార్చి ప్రయాణిస్తూ, శబ్ద కాలుశ్యాన్ని కలిగిస్తున్నారని, ఇతర వాహనదారులకు ఇబ్బందికరంగా వ్యవహరిస్తున్నారని తెలిసిందన్నారు. ఈ చర్యలను కట్టడి చేసేందుకుగాను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆదేశాల మేరకు కరీంనగర్ పట్టణంలో వన్, టూ, త్రీ టౌన్ పరిధిల్లో గల బైక్ మెకానిక్ లందరికీ ఆయా ఇన్స్పెక్టర్లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైక్ ల సైలెన్సర్లను మార్చవద్దని సూచించారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్స్ ని విక్రయించే వారిపై సైతం చర్యలు తప్పవున్నారు. సూచనలు ఉల్లంగఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తమవద్దకు వచ్చే నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్లను బిగించేలా చూడాలన్నారు. దొంగ బండ్లుగా అనుమానిస్తే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు తెలపలన్నారు.ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ టౌన్ పరిధిలో గల ఇన్స్పెక్టర్లు సరిలాల్ (వన్ టౌన్) , విజయ్ కుమార్(టూ టౌన్), రవి (త్రీ టౌన్ )లు నిర్వహించారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి

**- అన్నదానానికి రూ. 10 వేలు విరాళం**





**సూర్య ధర్మపురి**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో గురువారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఓల్డ్ టిటిడి ధర్మశాలలో బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం దాతల సహాయంతో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమంలో భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా అన్నదానానికి తన వంతుగా10 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా దేవాలయ అన్నదానానికి విరాళాన్ని అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు జక్కు రవీందర్, ముత్తినేని మల్లేష్, బాదినేని సత్యనారాయణ, రామ్దేని మొగిలి, దాసరి పురుషోత్తం ఎదులాపురం మహేందర్, రాపర్తి సాయికిరణ్, స్తంభంకాడి గణేష్, పసుపు నూటీ శ్రీకాంత్, మాదాసు మల్లేష్, లశెట్టి సుజాత నందయ్య స్వామి, కొమురెల్లి పవన్ కుమార్, నేదునూరి శ్రీధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, దేవస్థాన ఇవో సంకటాల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ సంగి సత్తమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, సిఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు

## అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ నూతన కమిటీ నియామకం

**సూర్య మల్లాపూర్**

అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ మల్లాపూర్ మండల నూతన కమిటీని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షురాలు మేకల సాయిశ్వరి తెలిపారు. అధ్యక్షురాలిగా మొగిలిపేట్ గ్రామానికి చెందిన అల్లాడి శ్యామల, ప్రధాన కార్యదర్శిగా చిట్టాపూర్ గ్రామానికి చెందిన కైరి లావణ్య లను సభ్యులు ఎన్నుకున్నట్లు ఆమె తెలిపారు.

## మంథని లేబర్ ఆఫీసర్ పై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం

**- ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్ కల్వల శరత్ మాదిగ**

**సూర్య మంథని**



మంథనిలో గత కొన్ని రోజులుగా లేబర్ అధికారి పై అసత్య ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియా వేదికగా కొంతమంది కావాల్సి కొని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్ కలువల శరత్ మాదిగ ఒక ప్రకటనలో ఆరోపించారు. ఎలాంటి అవినీతి చేయకుండా నీతి నిజాయితీగా పనిచేస్తూ లేబర్ లకు అందుబాటులో ఉంటూ నిజాయితీగా పనిచేస్తున్న అధికారిపై కొంతమంది ముఠాగా ఏర్పడి అసత్య ఆరోపణలు చేపిస్తూ పరువు భంగం కలిగే విధంగా మానసిక ఒత్తిడికి గురిచేస్తూ, వారు తీసుకొచ్చే పైరవీలకు అడ్డుకట్ట వేసింది అన్న ఆరోపణతలతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, వారి వెనుక ఎవరెవరు ఉన్నారో మొత్తం వివరాలు బయట పెడతామని,వాళ్లు చేస్తున్నటువంటి అక్రమ పనులను ఎండగడతామని ఎవరెవరి దగ్గర డబ్బులు తీసుకుని ఏమేం చేస్తున్నారో మొత్తం సమాచారం రాబట్టే పనిలో ఉన్నామని ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తూ నిజాయితీగా పనిచేస్తున్న దళిత మహిళపై ఆరోపణలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ విషయంపై పోలీసు ఉన్నత అధికారులతో చర్చించి చట్టాన్ని ఆశ్రయిస్తామని తెలియజేశారు.

## రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి సాగునీరు అందించిన ప్రణవ్

**- కళకళలాడుతున్న చెక్ డ్యాములు.... సంతోషంలో రైతన్నలు....**

**సూర్య, వీణవంక**





ఇచ్చిన మాటకు కట్టుబడి పంట పొలాల్లోకి నీరు అందించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నా రు. వివరాల ప్రకారం.. వీణవంక మండలంలోని మల్లన్నపల్లి, బ్రాహ్మ ణపల్లి, వీణవంక, లక్ష్మక్క పల్లి, రామకృష్ణాపూర్, నర్సింగాపూర్, పోతిరెడ్డిపల్లి, జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామాల మానేరు వాగు పరివాహక ప్రాంతంలో సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయి అనే విషయాన్ని ఇటీవల హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి మానేరు వాగులోని చెక్ డ్యామ్ లో కల్వల ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయడంతో చెక్ డ్యామ్ లన్ని కళకళలాడుతున్నాయి. ఈ చెక్ డ్యామ్ ల పరిధిలో వందల ఎకరాల వరి పంటలు పొట్ట దశకు ఉండడంతో రైతులు పడ్డ కష్టానికి ఫలితం దక్కినట్లుగా, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి చెక్ డ్యాములకు నీరు అందించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరం వర్షపాతం తక్కువ ఉండడం, భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో వేసిన పంట చేతికందే సమయంలో సాగునీరు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో సమస్య తెలుసుకున్న ప్రణవ్ రైతులకు ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు తలెత్తకుండా సాగునీరు అందించాలనే తపనతో కల్వల ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయడంతో రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ 19వ వార్డు అధ్యక్షురాలిగా సునీత

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురా లిగా సొల్లు సునీత నియామకమైంది. ఉపాధ్యక్షులుగా శ్రీపతి ఎల్లయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గుడ్డేల్లుల ప్రదీప్, సహాయ కార్యదర్శిగా మిట్టపల్లి స్వప్న, నదిగోటి శ్రావణి, సేర్ల స్వాతి, పప్పు రజిత, కోశాధికారిగా తాళ్లపల్లి మహేందర్ గౌడ్, సభ్యులుగా అపరాధ రఘు, అజీజ్ మొహమ్మద్, తిప్పబత్తిని శ్రీకాంత్, కొత్తూరు అనిదీప్, గొస్కుల అనిత, సోషల్ మీడియా ఇంచార్జ్ గోస్కుల రాజ్ లు నియామకమయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, పుష్ప లత, గాలిబు నరేష్, కొడెం నర్సింహం తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ హర్షనీయం

**- దొంత రమేష్**

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త రైతు రుణమాఫీ చరిత్రలో లిఖించదగ్గ అంశమని, ఇది హర్షనీయమని టిపిసిసి ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలబడుతుందని, కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అనడానికి దేశవ్యాప్త రైతు రుణమాఫీ నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో దేశవ్యాప్త రైతు రుణమాఫీ ప్రకటించగానే ఇతర పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు. దేశంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే అని, కాంగ్రెస్ పార్టీ ప్రకటించబోయేటువంటి దేశవ్యాప్త మేనిఫెస్టోతో ఈసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేష్, సందమల్ల బాబు, దుబాసి బాబు, బత్తిని రవీందర్ గౌడ్, జంగ అనిల్, తిరుపతి, ముక్క రమేష్, రవితేజ పాల్గొన్నారు.

# పంటలు ఎండుతున్న పట్టించుకోని ప్రభుత్వం

**- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్. - బి ఆర్ ఎస్ పాలనలోనే రైతుల సంక్షేమం. - పంటలపై సర్వే చేపట్టాలి.**

**సూర్య, ఇల్లంతకుంట**





మండలంలోని రెండు జలశయాలు ఉండి కుడా మండల రైతుల పంటలు ఎండిన నీరు ఇవ్వ కుండా పంటలను ఎండిపోయిన పట్టించుకో కుండా కాంగ్రెస్ ప్రభుత్వం వుందని మానకొం డూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ అన్నారు. గురువారం మండలం లోని పెద్దలింగాపూర్ లోని సాగునీరులేక ఎండిపోయిన, పోతున్న వరి పంటలనుమాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి, నాయకులు కలిసిపరిశీలించారు. అనంతరం ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎద్దు ఎడిచిన చోట ఎవుసం ఉండదు,రైతు ఏడ్చిన చోట రాజ్యం నిలువదన్నారు.రైతుకంట నీరు,రైతుల రెక్కల కష్టం పెట్టిన పెట్టుబడి నేలపాలైందని,ఎండిన పంటలను సర్వే చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుల పంట పొలలాలను చూస్తే బాదనిపిస్తుదని కనీసం రైతుల పెట్టిన పెట్టీబడి కూడ రాదేమోనని ఆవేదన వ్యక్తం చేసారు.వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో రైతులకు నీటి కష్టాలు తప్పడం లేదని ఒకవైపు వర్షాలు లేక,మరోవైపు బోరులో నీళ్లు లేక చివరి దశలో పంట ఎండిపోయి చివరకు రైతులు కన్నీళ్లు పెట్టుకునే పరిస్థితి నెలకొందన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఒక్క గంట కరెంట్ పోలేదని గుర్తు చేశారు.కాంగ్రెస్100 రోజుల పాలనలోనే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.మండలం లో రెండు జలాశయాలు ఉండి కుడా వాటి సాగు నీరు అందించ లేకపోవడం చూస్తుంటే ఈ పాలకులకు అవగా హన లేదనేది స్పష్టంగా తెలుస్తుందని విమర్శిం చారు.ప్రభుత్వం స్పందించి వెంటనే పంట పొలా లకు నీరందించాలన్నారు. రైతులు కష్టపడి పండి ంచిన పంటలు 15 రోజుల్లో కోతలకు వచ్చే సమయంలో మొన్నటి వరకు సాగునీరు లేక, కరెంటు రాక అల్లాడారని గుర్తుచేశారు. ఎండిపో యిన పంటకు అగ్గి పెట్టుకొని అన్నమో రామచంద్రా అంటున్న సమయంలోనే ప్రకృతి కన్నెర్రచేసి వడగండ్ల వానతో పూర్తిగా నష్టపరిచి వారిని మరింత కుంగ దీసిందని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం పెద్దలింగాపూర్, రామోజిపేట గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో ,ప్రమాద వశాత్తు మృతి చెందగా ఆ బాధిత కుటుంబ సభ్యులను రసమయి బాలకిషన్ పరమార్శించారు. మాజీ ఉప సర్పంచ్ ఎద్దు కుమార్ యాదవ్, నాయకులు పసుల బాలరాజు, యాదవ్, శ్రీనివాస్, మీసరగండ్ల అనీల్ కుమార్ లతో పాటు వివిధ గ్రామాల నాయకులు వున్నారు.

## ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్

**- పట్టణ సి.ఐ రఘుపతి నేతృత్వంలో కేంద్ర బలగాల కవాతు**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**





సిరిసిల్ల పట్టణంలో గురువారం కేంద్ర బలగాలతో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు సిరిసిల్ల పట్టణ సిఐ రఘుపతి తెలిపారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా భరోసా కల్పించడం కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ,పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిం చేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ఆయన అన్నారు. ఓటర్లలో శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖ పై భరోసాను పెంపొందించే దిశగా సిరిసిల్ల పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ నుండి సుభాష్ నగర్, నెహ్రూ నగర్, గోపాల్ నగర్, బి.వై నగర్, సుందరయ్య నగర్, వెంకంపెట్, నేతన్న చౌక్, అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు కేంద్ర బలగాలతో పాటు జిల్లా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.ఎన్నికలను శాంతి యుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించ డమే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్లు పట్టణ పరిధిలో అన్ని ప్రాంతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్లో పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అనంతగిరి పోచమ్మతల్లీ హుండీ లెక్కింపు.

**సూర్య, ఇల్లంతకుంట**

నేడు మండలంలోని అనంతగిరి గ్రామంలోని శ్రీ పోచమ్మ తల్లీ దేవాలయ హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి డి. వి మారుతిరావు ప్రకటన తెలిపారు.శుక్రవారం ఆలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు హుండీ లెక్కింపు ప్రారంభం అవుతుందన్నారు.

## ముగిసిన ఉచిత మిషన్ కుట్టు శిక్షణ తరగతులు

**సూర్య, ఇల్లంతకుంట**



మండల కేంద్రంలోని చిన్న జీయర్ స్వామీ ట్రస్ట్ భవనంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ ఆధ్వర్యంలో గత 3నెలలుగా కొనసాగిన ఉచిత మిషన్ కుట్టు శిక్షణ తరగతులు గురువారం తో ముగిశాయి. మండలంలోని నిరుపేదల కుటుంబానికి చెందిన 42మంది మహిళలు ఈ శిక్షణ పొందారు. సువర్ణ శిక్షణ ఇచ్చారు.శిక్షణ పొందిన 42 మంది మహిళలకు అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్ కుమార్ చేతుల మీదుగా కుట్టు మీషన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

## దార్ ఉల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ సిరిసిల్ల ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



రంజాన్ పవిత్ర మాసం పురస్క రించుకుని దార్ ఉల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ సిరిసిల్ల వారి ఆధ్వర్య ంలో పేద ముస్లిం కుటుంబా లకు ఉచిత నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ చక్రపాణి,జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, కౌన్సిలర్ ఆకుల కృష్ణా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను అందిస్తున్న దార్ ఉల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు బాబా,కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు,ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా నిత్యవసర సరుకులను, వివిధ సందర్భాలలో చెద్దర్లను పేదలకు పంపిణీ చేస్తున్నారని అన్నారు.మానవుడు ఎంత సంపాదించిన పరులకు సహాయం చేయాలనే గొప్ప మనసును కలిగి ఉండడం మనిషిని దేవుడిగా చేస్తుందని అన్నారు.మనం చేసే సహాయంలో ఆ భగవంతుడు కచ్చితంగా ఉంటాడని,ఆ అల్లా చూపించిన మార్గంలో సాటి మనుషులను గౌరవిస్తూ పేద ప్రజలకు చేతనైన సహాయ సహకారాలు అందిస్తూ జీవనం సాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దార్ ఉల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు బాబా,బిఆర్ఎస్ పార్టీ 39వ వార్డ్ అధ్యక్షుడు కవ్వపల్లి శ్రీనివాస్, ఎండి సలీం,పాషా,రఫీ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలను ఆన్లైన్ లో నమోదు చేయాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**



వైద్య ఆరోగ్యశాఖలో నిర్వహిస్తున్న కార్యక్రమాల అమలు తీరు, వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు సూచించారు.గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని సమావేశ మందిరంలో కరీంనగర్ పూర్వ ఉమ్మడి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఎం ఎల్ హెచ్ పీ డాక్టర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఏఎన్ఎం సిబ్బందిలకు హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం (హెచ్ ఎం ఐ ఎస్), హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన, డాటా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, రోగ నిర్ధారణ పరీక్ష, కౌన్సిలింగ్ కేంద్రాల పనితీరు, సుఖరోగాలు నిర్ధారణ పరీక్షలు, మందులు, మందుల వివరాలు, గర్భిణీ స్త్రీలు, పార్ట్నర్ పరీక్షలు మొదలగు అంశాలపై కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ కార్యక్రమ నిర్వహణ అధికారి కే సురేందర్ రెడ్డి వివరించారు. హెచ్ ఎం ఐ ఎస్ డాటా సేకరణతో పాటు సకాలంలో సక్రమంగా డాటాను పూర్తి చేయాలని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో అలసత్వం వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీ ఏం అండ్ హెచ్ ఓ డాక్టర్ రజిత, డాక్టర్ శ్రీరాములు, ప్రోగ్రాం అధికారిని డాక్టర్ ఉమా, డీ డీ ఏం కార్తీక్, వైద్య ఆరోగ్యశాఖ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్, డిప్యూటీ డెమో బాలయ్య, ఎన్ హెచ్ ఎం డీఎస్ఓ పద్మయ్య, సీ హెచ్, ఓ సత్యనారాయణ, డాప్ క్యు సూపర్వైజర్ శ్రీనివాస్, ఐ సీ టీ సీ , డీ ఎస్ ఆర్ సీ, మొబైల్ ఐ సీ టీ సీ కౌన్సిలర్స్ కే గంగయ్య, దయాకర్, గాదె రమేష్, టెక్నీషియన్స్ శివ, శ్రీనివాస్, అకౌంటెంట్ సుమన్ పాల్గొన్నారు.

## కోలోరెక్టల్ కాన్సర్ పై అవగాహన అవసరం

**- డాక్టర్ రాధిక**



**సూర్య, హుజురాబాద్:**

మహిళల్లో వస్తున్న కోలన్ క్యాన్సర్ (పెద్ద ప్రేగు క్యాన్సర్) పై అవగాహన అవసరమని డాక్టర్ కూరపాటి రాధిక అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో పెద్ద పేగు క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు కూరపాటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చైతన్య రథం ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో పెద్దపేగు కాన్సర్ కూడా ఒక మహమ్మారి ల వ్యాప్తి చెందిందని, మలంలో రక్తం పడటాన్ని సాధారణ పైల్స్ గా భావించి నాటు వైద్యుల సలహాలు తీసుకోవడం, లేటుగా గుర్తించడం, 50 సంవత్సరాల వయసు పైబడిన వారిలో ఎక్కువగా గుర్తించడం వలన కాన్సర్ బారిన పడాల్సి వస్తుందని, కావున మలంలో రక్తం పడటంని ప్రారంభ దశలలోనే గుర్తించి డాక్టర్ సలహాలు పొందటం వలన కాన్సర్ నుండి విముక్తి పొందవచ్చు అని అన్నారు. స్త్రీలలో కూడా ఇటువంటి ఇబ్బందులు ఉన్నా కూడా సిగ్గు, బిడియం వలన తగిన సమయంలో డాక్టర్ సలహాలు తీసుకోకపోవడం వలన వ్యాధి బారిన పడాల్సి వస్తుందని, మొదటి దశలోనే తగిన సలహాలు తీసుకోవాలని ఆమె సూచించారు. వీటిని ముందుగా గుర్తించి తగిన చికిత్స తీసుకోగలిగితే కాన్సర్ బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి రమేష్, శ్రీకాంత్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

# అంతర్ పంటల సాగు మంచి ఆదాయం

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- ముత్తారం, ఒడేడు గ్రామాలలో ఆయిల్ ఫామ్ సాగులో అంతర్ పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**సూర్య ముత్తారం**

ఆయిల్ పామ్ సాగులో మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలతో మంచి ఆదాయం లభిస్తుందని, అంతర పంటల సాగు పటిష్టంగా చేసే విధంగా అవసరమైన సహాయ, సహకారాలు వ్యవసాయ, ఉద్యనవన శాఖల ద్వారా అందిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులకు తెలిపారు. గురువారం ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యటించి ఆయిల్ పామ్ తోటలో వేసిన అంతర పంటలను పరిశీలించి, రైతులతో చర్చించి అంతర పంటల వలనకలుగుతున్న లాభాలు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు కలెక్టర్ కు పంట వివరాలను తెలియజేశారు. దాదాపు 110 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట వేసి రెండు సంవత్సరాలు దాటిందని, వచ్చే సంవత్సరం దిగుబడి ఆశించే విధంగా ఉన్నదని తెలిపారు. ఆయిల్ పామ్ పరిశ్రమ ప్లాంట్ రాచపల్లిలో తొందరగా ప్రారంభిస్తే మిగతా రైతులలో నమ్మకం కలిగి చాలా మంది ముందుకు వచ్చే అవకాశం ఉన్నదని, మరింత ఎక్కువగా సాగు చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ కు తెలిపారు. ఆయిల్ పామ్ సాగుపై క్షేత్రస్థాయి పర్యటన రెండు రోజులు నిర్వహించాలని రైతులు కోరారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రైతులకు సంపూర్ణంగా సహాయ, సహకారాలు అందిస్తామని ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగును వరికి ప్రత్యామ్నాయంగా ప్రోత్సహిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగు లాభాలు, ప్రభుత్వం కల్పించే సబ్సిడీల పై వ్యవసాయ విస్తరణ అధికారులు విస్తృత ప్రచారం నిర్వహిస్తారని, అదే సమయంలో రైతులు సైతం ఇతరులకు ఆయిల్ పామ్ సాగుతో వచ్చే లాభాల గురించి వివరించాలని కలెక్టర్ కోరారు. ఆయిల్ పామ్ సాగు అంతర పంటలలో కోకో, తమలపాకు మొదలగు వాణిజ్య పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా అధిక లాభం వచ్చే అంతర పంటలు, వాటి సాగు అవసరమైన నేల, పాటించాల్సిన పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని, రైతులు పండించే అంతర పంటలకు మంచి మార్కెటింగ్ ఉండే దిశగా అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులకు వాటి పరిష్కారం కోసం సమీకృత జిల్లా కలెక్టరేట్లో సహాయ కేంద్రాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని, దీని ద్వారా మన దరఖాస్తు స్థితిగతులు తెలుసుకోవచ్చని, ఈ అంశాన్ని రైతులు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ధరణి ద్వారా రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 90శాతం మేర సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, కోర్టు కేసుల్లో ఉన్న భూ వివాదాలు మాత్రమే పెండింగ్ లో ఉంటున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో క్షేత్రస్థాయిలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, అక్రమ ఇసుక రవాణాను వెంటనే నియంత్రిస్తామని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని కలెక్టర్ తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, సంబంధిత అధికారులు, రైతులు, నాయకులు వైస్ ఎంపీపీ సుధాడి రవీందర్రావు, నాగినేని జగన్ మోహన్ రావు, బొల్నేని బుచ్చం రావు, కళ్యాణపు రాజమల్లు, రా పెళ రామన్న ది తరులు పాల్గొన్నారు.





# అనుమానిత లావాదేవీలపై దృష్టి పెట్టాలి

**- బ్యాంకర్స్ తో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బ్యాంక్ ల పరిధిలో అనుమానిత లావాదేవీలపై దృష్టి పెట్టాలని బ్యాంకు అధికారులను అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ఆదేశించారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లో బాగంగా బ్యాంకుల కోఆర్డినేటర్లతో జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకుల నుంచి ర లక్ష నగదు తీసుకున్నా, ఖాతాలో వేసినా వారి వివరాలను ఎన్నికల వ్యయ పరిశీలకులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. 10 లక్షల కంటే ఎక్కువ జమ అయినా, తీసుకున్న వారి వివరాలను ఆదాయ పన్ను శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచిం చారు. ఆర్టీజీఎస్ ద్వారా ఒకేసారి ఎక్కువ ఖాతాలకు డబ్బులు బదిలీ చేసినా సమాచారం ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేక ఖాతా తీసుకోవాలని, అన్ని లావాదేవీలు అదే ఖాతా నుంచి చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు, అనుచరుల ఖాతాలపై దృష్టి పెట్టాలని బ్యాంకుల కోఆర్డినేటర్లు వివరించారు. ఏటీ ఎంలు, బ్యాంకులకు నగదు తరలించే ముందు వాహనం నంబర్, వెళ్లే వారి పూర్తి వివరాలు, ఎంత డబ్బు తీసుకెళ్తున్నారు? తేదీ తదితర వివరాలు పక్కా గా ఉండే లా చూసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం ఈఎస్ఎంఎస్ (ఎలక్షన్ సీజ్యూర్ మేనేజ్మెంట్ సిస్టమ్) యాప్ వినియోగం పై వివరించారు. ఎన్నికల నియమావళిని బ్యాంకు అధికారులు తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో ఎల్డీఎం మల్లికార్జున రావు, ఆయా బ్యాంకుల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్దే నా లక్ష్యం.. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా నిధులు తెస్తా అభివృద్ధి చేసి చూపిస్తా

**- కరీంనగర్ మాజీ ఎంపీ, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అభివృద్దే నా లక్ష్యం.. కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు తీసుకొస్తానని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావుపూలే(సర్కస్ గ్రౌండ్) లో మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, స్థానిక కార్పొరేటర్ రమణారావు, నగర కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మార్నింగ్ వాక్ చేశారు. మార్నింగ్ వాక్ కు విచ్చేసిన నగరవాసులను ఆత్మీయంగా పలకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నేను ఎంపీగా ఉన్న సమయంలో మనోహరబాద్ నుంచి కొత్తపల్లి వరకు రైల్వే లైన్ మంజూరు చేయించడం జరిగిందని, ప్రస్తుతం సిద్ధిపేట వరకు రైలు నడుస్తుందని, 2025 డిసెంబర్ వరకు కొత్తపల్లి వరకు రైలు నడుస్తోందని పేర్కొన్నారు. కరీంనగర్ లో ట్రిబుల్ ఐటీ కోసం 50 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని....2019లో ఎంపీగా తాను ఓటమి చెందిన తర్వాత ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ పట్టించుకోకపోవడంతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందని పేర్కొన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసి చూపిస్తానని...కేంద్రంలో, రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న కూడా అభివృద్ధి కి నిధులు తెచ్చి ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తానని తెలిపారు. కరీంనగర్ ను విద్యా హబ్ గా మార్చాలన్నదే తన లక్ష్యమని అన్నారు.కరీంనగర్ ఎంపీగా ఐదేళ్లలో నయాపైసా పని చేయని బండి సంజయ్ ఉపాధిహామీ పథకానికి నిధులు తెచ్చానని మాట్లాడటం విడ్డూరంగా ఉందని... అంగన్ వాడి, ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలు బండి సంజయ్ పుట్టక ముందు నుంచి ఉన్నాయని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోసం...ప్రజల సమస్యలపై ప్రశ్నించే తనను పార్లమెంట్ కి పంపించాలని కోరారు.



# గర్భిణీల్లో హైరిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి.

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి - సహజ కాన్పులు పెంచాలి.**

**- వైద్యులు, సిబ్బందికి అభినందన - నోడల్ అధికారిని నియమించాలి.**



**ఇల్లంతకుంట**

గర్భిణీల్లో హైరిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి తో కలిసి తనిఖీ చేసి, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అమలవుతున్న కార్యక్రమాల ప్రగతి ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సబ్ సెంటర్ ల వారీగా సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో సబ్ సెంటర్ల వారీగా గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రులలో సంస్థాగత డెలివరీలు, క్షయ , షుగర్, తైరాయిడ్ వ్యాధి బాధితుల గుర్తిం పు, తదితర అంశాలను ఏఎన్ఎం లను అడిగి తెలుసుకున్నారు. గత నెలలో ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంత మంది గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీయగా, ఫిబ్రవరి లో 22 ప్రభుత్వ, 5 ప్రైవేట్ దవాఖానలో, మార్చిలో ఇప్పటిదాకా 23 ప్రభుత్వ, 3 ప్రైవేట్ దవాఖానలో అయినట్లు కలెక్టర్ కు మెడికల్ ఆఫీసర్ తెలిపారు.అనంతరం ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ.ఎన్.ఎం లు వారి ఆశా వర్కర్లతో సమన్వయం చేసుకుని క్షేత్ర స్థాయిలో గర్భవతుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గర్భవతుల నమోదు పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రసవాలన్నీ ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చూడాలన్నారు. ముఖ్యంగా హైరిస్క్ కేసులకు అధిక ప్రాధాన్యతనిచ్చి, బాధిత గర్భిణీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు జిల్లా ఆసుపత్రికి దగ్గరుండి తీసుకూవాలని సూచించారు. రక్తహీనత లోపాన్ని నివారించేందుకు పోషకాహారంతో కూడిన ఆహారం తీసుకునేలా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి అవసమైన చికిత్స, మందులు అందించాలని ఆదేశించారు. హై రిస్క్ కేసులు చూసేందుకు నోడల్ అధికారి ని నియమించాలని, ఆ గర్భిణీలకు వైద్యం, మందులు, కౌన్సెలింగ్ ఇప్పించాలని, ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతీ గర్భిణి కీ హిమోగ్లోబిన్, హెచ్ఐవీ, హెపటైటిస్, బ్లడ్ గ్రూప్, థైరాయిడ్ పరీక్షలు తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి స్పష్టం చేశారు. అలాగే మానసిక ఒత్తిడి ఇతర ఇబ్బందులు పడుతున్న వారికి కౌన్సెలింగ్ ఇప్పించాలని సూచించారు. నంతరం కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు ఫిజియో థెరపీ చికిత్స అందించే పరికరాలు పరిశీలించి, ఎంత మందికి సేవలు అందిస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పీ హెచ్ సీలోని మందులు ఇచ్చే గదిని పరిలించారు.



**వైద్యులు, సిబ్బందికి అభినందన**

గత నెలలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా కృషి చేసిన ఇల్లంతకుంట మెడికల్ ఆఫీసర్, ఏ.ఎన్.ఎం లు, వైద్య సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. సమీక్షలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.సుమన్ మోహన్ రావు, ఉప వైద్యారోగ్య అధికారులు డా.శ్రీరాములు, డా.రజిత, ప్రోగ్రాం ఆఫీసర్ లు ఉమ, నయీమ్ జహా, మెడికల్ ఆఫీసర్ శరణ్య ఉన్నారు.

## జేఎన్టీయూ కళాశాలలో రసవత్తరంగా బి-జోన్ స్థాయి క్రికెట్ పోటీలు

సూర్య, సెంటినరీ కాలనీ

మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న బీ-జోన్ స్థాయి క్రికెట్ పోటీలు రసవత్తరంగా సాగాయి. లీగ్ కం నాకౌట్ టోర్నమెంట్ లో భాగంగా గురువారం జరిగిన మ్యాచ్ లో ఆడిన రెండు మ్యాచ్ లీ నెగ్గి హుజూరాబాద్ కి చెందిన కిట్స్ జట్టు సెమీ ఫైనల్ కు చేరుకుంది. ఉదయం జరిగిన మ్యాచ్ లో వరంగల్ కు చెందిన వాగ్దేవి జట్టు కొత్తగూడెం కి చెందిన అబ్దుల్ కలామ్ జట్టు పై నాలుగు వికెట్ల తేడాతో నెగ్గింది. మొదట బ్యాటింగ్ చేసిన అబ్దుల్ కలాం జట్టు 108 పరుగులు చేసింది. వినోద్ 37, అజయ్ సుందరన్ 22 పరుగులు చేయగా కెప్టెన్ యుగంధర్ 4 వికెట్లు తీశారు. వాగ్దేవి జట్టు 6 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. జక్కు శివ 30 పరుగులు చేయగా భరత్ 2 వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా యుగంధర్



ఎంపికయ్యారు. రెండో మ్యాచ్‌లో కిట్స్ హుజూరాబాద్ 8 వికెట్లు కోల్పోయి 162 పరుగులు చేసింది. సాయి 60, గణేష్ 3 వికెట్లు తీశారు. అనంతరం అబ్దుల్ కలాం 8 వికెట్ల కు 127 పరుగులు చేసి ఓడిపోయింది. అజయ్ సుందరన్ 54 పరుగులు చేయగా సాయి ముఖేష్ 3, మనోజ్ రెడ్డి అజయ్ చెరో రెండు వికెట్లు తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా సాయి ముఖేష్ ఎంపికయ్యారు. సాయంత్రం జరిగిన ఉత్కంఠ మ్యాచ్ లో కిట్స్ హుజూరాబాద్ ఒక్క పరుగు తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన కిట్స్ 88 పరుగులు చేసింది. సాయి తేజ 13, మనోజ్ రెడ్డి 14 పరుగులు చేయగా అజయ్ 3, శేఖర్ యాదవ్, మణికంఠ, యుగేందర్ చెరో రెండు వికెట్లు తీశారు. తదనంతరం వాగ్దేవి 87 పరుగులు చేసి ఒక్క పరుగు తేడాతో ఓడిపోయింది. డేవిడ్ 19, రాహుల్ 14 పరుగులు చేశారు. కెప్టెన్ అజయ్ 4, జెస్సీ 3, మనోజ్ 2 వికెట్లు తీసి గెలుపులో కీలక భూమిక పోషించారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా కెప్టెన్ అజయ్ ఎంపికయ్యారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఏరియా పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి హాజరై బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరిండెంట్ రవి కుమార్, లైబ్రరీ ఇంచార్జ్ రమణ, ఫిజికల్ డైరెక్టర్లు పింగళి కృష్ణారెడ్డి, సునీల్, డిస్పెన్సరీ ఇంచార్జీ బి.రమేష్ పాల్గొన్నారు.

## ప్రతిమ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సూర్య-పెద్దపల్లి రూరల్



కరీంనగర్ నగునూరు ప్రతిమ ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతిమ ఫౌండేషన్ మండల కో ఆర్డినేటర్ శివ అన్నారు. గురువారం మండలం లోని మూలసాల గ్రామంలో ఉపాధి హామీ లో పనిచేస్తున్న కూలీలకు ప్రతిమ ఆసుపత్రి సేవలు, నిరుద్యోగుల కు ఉచిత ఉపాధి శిక్షణ, హెల్త్ ప్యాకేజి లపై వివరించారు. ప్రతి శుక్రవారం ఉచిత బస్ సర్వీస్ ను అందిస్తున్నట్లు సూచించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా పోచమ్మ బోనాలు

సూర్య-పెద్దపల్లి రూరల్



పెద్దపల్లి మండలం రాఘవాపూర్ చిరుతల రామాయణ కమిటీ ఆధ్వర్యంలో గురువా రం పోచమ్మ బోనాల వేడుకలకు వైభవంగా నిర్వహిం చారు. డప్పు చప్పుళ్ల తో ఊరేగింపుగా మహిళలు బోనం ఎత్తుకొని పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనాలు నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రామాయణ భక్తమండలి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణను పటిష్టంగా నిర్వహించండి

**- నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్**



సూర్య-గోదావరిఖని:

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ ను పటిష్టంగా నిర్వహించాలని ఇక్కడి నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ పారిశుద్ధ్య విభాగానికి చెందిన అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఉదయం పారిశుద్ధ్య తనిఖీ అధికారులు , పారిశుద్ధ్య వాహనాల చోదకులతో వేర్వేరుగా నిర్వహించిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ తీరుపై నగర ప్రజల ఆరోగ్యం ముడి పడి ఉందనే వాస్తవ విషయాన్ని గుర్తు చేశారు. పారిశుద్ధ్య విభాగం సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించ కూడదని, అకారణంగా, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకూడదని హెచ్చరించారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలని, అక్కడే తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇచ్చేలా గృహస్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. చెత్త ఆరు బయట పడవేయకుండా పారిశుద్ధ్య వాహన సిబ్బందికి మాత్రమే అందించేలా సూపర్వైజర్లు, సిబ్బంది బృందాలుగా వెళ్ళి గృహస్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. వాహనాల ఇంధనం ఆదా చేయాలని చోదకులను ఆదేశించారు.అనంతరం నగరంలో వివిధ చోట్ల జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కమిషనర్ శ్రీకాంత్ స్వయంగా పర్యవేక్షించారు. ఆయన వెంట డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్ సుందర్, సునీల్, నాగ భూషణం తదితరులు ఉన్నారు. అదేవిధంగా నగరంలో నిషేధిత ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను విక్రయిస్తున్న దుకాణ దారుల నుండి గురువారం 50 కిలోల ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకొని రూ.3000 జరిమాన విధించారు. ఈ తనిఖీలలో నగర పాలక సంస్థ హెల్త్ అసిస్టెంట్లు కిరణ్, వైకుంఠం, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సీఎంపిఎఫ్ లెక్కలు వెంటనే తేల్చాలి

**- కార్మికులకు సీఎంపీఎఫ్ చీటీల పంపిణీ వెంటనే చేయాలి**

**- ఐఎఫ్టీయూ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న**

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సీఎంపిఎఫ్ లెక్కలు వెంటనే తేల్చాలని యాజమాన్యాన్ని ఐఎఫ్టీయూ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు. ఆర్జీ-3 డివిజన్ ఓసిపి-1 ప్రాజెక్ట్ లో నిర్వహించిన మీటింగ్ లో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ 2018 సంవత్సరం నుండి కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపిఎఫ్ లెక్కలు కరెక్ట్ గా లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఈ మధ్య కాలంలో కార్మికులకు సీఎంపిఎఫ్ చిట్టీలు యాజమాన్యం ఇవ్వడం జరిగిందని, అందులో పాత బ్యాలెన్స్ లేకుండా జీరో బ్యాలెన్స్ తో 250 రూపాయలు మాత్రమే ఉన్న చిట్టిలు కార్మికులకు ఇవ్వడం జరిగిందని, ఇట్టి విషయాన్ని సంబంధిత సింగరేణి అధికారులకు, సీఎంపీఎఫ్ కమిషనర్ కు కలిసి మాట్లాడటం జరిగినప్పటికీ ఇంకా రెండు సంవత్సరాల లెక్కలను సింగరేణి యాజమాన్యం సీఎంపిఎఫ్ ఆఫీసుకు పంపలేదని, ఇదే క్రమంలో కార్మికుల యొక్క నెంబర్స్ అన్ని ఆన్లైన్ అవుతుందని చెబుతూ కాలయాపన చేయడం జరుగుతుందని తెలిపారు.. దీని వల్ల కాంట్రాక్టు కార్మికులు వారి వేతనం నుంచి రికవరీ చేయబడ్డ డబ్బులు కాంట్రాక్టు జమా చేసిన డబ్బులు ఎంత ఉన్నదో తెలియక కాంట్రాక్టు కార్మికులు ఆందోళన చెందుతున్నారని, కాబట్టి ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, సీఎంపీఎఫ్ అధికారులు ఈ విషయాలపై స్పందించి తక్షణమే వాటిని తయారు చేసి కార్మికులకు అందించవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.నర్సయ్య, పి.రాజనర్సు, పి.రమేష్, సంపత్, ఎస్.కె ఇమామ్, శ్రీనివాస్, లింగన్న, రాజమౌళి, వెంకటస్వామి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఏ ఏరియా ఎస్వోటు జిఎంగా బాధ్యతలు చేపట్టిన బండి సత్యనారాయణ

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి సంస్థ ఏపీఏ జిఎంగా బండి సత్యనారాయణ గురువారం పదవి బాధ్యతలను చేపట్టారు. వారి చేరిక పత్రాన్ని ఏపిఏ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు కి అందజేశారు. ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఏరియా ఇంజనీర్ సీతారామం, ఆర్జీ-3 ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నాయకులకు సన్మానం



సూర్య మంథని

పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం మహాసభ కన్వీనర్ గా నియమితులైన ఇనుముల సతీష్ ను,మంథని మున్సిపల్ నూతన వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయిన సీపతి బానయ్యను మంథని మున్నూరు కాపు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ మేరకు మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మ వాడ కు చెందిన పలువురు మున్నూరు కాపు సంఘం సోదరులు నూతనంగా ఎన్నికైన వారి ఇద్దరికీ పూల బోకే ఇచ్చి,శాలువా తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పెద్ద సంఖ్యలో కాపు సోదరులు ఉన్న ఇంతవరకు సంఘానికి పక్కా భవనం కానీ,సొంత స్థలం కూడా లేదని,గత పది ఏండ్లు ఏలిన పాలకులు కాపు కుల సోదరులను ఓటు బ్యాంకుగా చూసారని , ఏనాడూ కులాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.కాగా సన్మాన గ్రహీతలు సతీష్,బానయ్య లు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు,మంథని శాసన సభ్యులు శ్రీ డి. శ్రీధర్ బాబు గారి సహకారంతో మంథని పట్టణంలో మున్నూరు కాపు సంఘం కోసం స్థలాన్ని సేకరించి, పక్కా భవనం నిర్మాణం కోసం ప్రభుత్వ పరంగా నిధులు కేటాయించే విధంగా చూడడమే కాకుండా,మున్నూరు కాపు సోదరుల అభ్యున్నతికి కృషి చేస్తామని,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మున్నూరు కాపు కార్పొరేషన్ ద్వారా ఫలాలను కుల రైతు సోదరులకు అందే విధంగా అందరి సహకారం తో కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కౌన్సిలర్ వి. కె. రవి, పోచమ్మ వాడ మున్నూరు కాపు సంఘం నాయకులు లైసెట్టి రాజు,ఐలి ప్రణీత్,ఐలి గణేష్ ,తాటి తిరుపతి,కొట్టే సంపత్ ,శెట్టి చెందు, ఓదెల మహేందర్ పాల్గొన్నారు.

## ఠాకూర్ శైలేందర్ సింగ్ కు ఘన నివాళి

సూర్య-గోదావరిఖని:



రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తమ్ముడు ఠాకూర్ శైలేందర్ సింగ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఆయన చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ మేరకు గురువారం రామగుండం పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్ ఠాకూర్ తో పాటు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామణ రావు, నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తదితరులు పాల్గొని శైలేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గానికి చెందిన పుర ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి స్నేహితుల చేయూత

**- బ్యాంకు లో 10 వేలు డిపాజిట్ ..**

సూర్య-పెద్దపల్లి రూరల్



మండలం లోని పెద్ద బొం కూర్ గ్రామంలో ఎనగం దుల సంజీవ్ ఇటీవల మరణించగా బాధిత కుటుం బానికి స్నేహితులు చేయూతన అందించారు . ఆర్థిక పరిస్థితిని దృష్ట్యా సంజీవ్ కూతురి వివాహ నిమిత్తం 10,000/- (పది వేల రూపాయలు) ఫిక్సుడ్ డిపాజిట్ చేసి ఆ బాండ్ ను సంజీవ్ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి శ్రీనివాస్, కారుపాకల నాగరాజు, ఎనగందుల శ్రీనివాస్, సామల సతీష్, అబ్బోజు పవన్ కళ్యాణ్ , శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# అస్తవ్యస్తంగా మురికి కాలువలు

**- అవస్థలు పడుతున్న గ్రామ ప్రజలు**

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా లచ్చక్కపేట గ్రామంలో మురికి కాలువల సౌకర్యం లేక జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ప్రాథమిక సౌకర్యంగా ఉండవలసిన మురికి కాలువల నిర్మాణం లేక విస్మయానికి గురిచేస్తుంది. కొద్దిరోజుల క్రితం లచ్చక పేట గ్రామంలో మురికి కాలువల సౌకర్యం లేక ఇంకుడు గుంతల ఉపయోగించడం ద్వారా మురికి నీటిని నియంత్రించే క్రమంలో నీరు ఎక్కువై రోడ్డుపైకి రావడం, వచ్చిన ఇంటి యజమానులకు గ్రామ కార్యదర్శి ద్వారా నోటీసులు అందజేయగా చిన్న చిన్న సవరింపులు జరుపుకొని రోడ్డుపైకి మురికి నీరు రాకుండా జాగ్రత్తపడ్డారు. ఆ క్రమంలో చాలా ఇండ్ల ముందు మురికి కాలువల నిర్మాణం లేక ఇంకుడు గుంతల నిర్మాణం చేసుకోక రోడ్డుపైకి మురుగునీరు రావడంతో, ఆ పరిసర ప్రాంతాల ప్రజలకు, పాదచారులకు, వాహనదారులకు, తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయమై గ్రామపంచా యతీ సెక్రటరీ కి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికిని ఎలాంటి చర్యలు తీసుకోక గ్రామ ప్రజలు పలు అవస్థలు పడుతున్నామని గోడు వెలిబుచ్చారు. అంతేకాకుండా ఇంటి పన్ను చెల్లింపు సమయంలో, లైబ్రరీ కై ,డ్రైనేజీ సౌకర్యా నికై లక్షల రూపాయలు వసూలు చేస్తున్నప్పటికీ మురికి కాలువల నిర్మాణం చేయకపోవడం అన్యాయమని ,సౌకర్యాల పేరు చెప్పి పన్ను వసూలు చేసి ఆ సొమ్మును ప్రజాప్రయోజనాలకు వినియోగించకుండా ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా గ్రామ ప్రజల శ్రేయస్సు కోరి మురికి కాలువల నిర్మాణం పూర్తిచేయాలని జిల్లా స్థాయి అధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి గ్రామ పంచాయతీలో 150 మందికి 'ఉపాధి' ప్రణాళికలు

**- 20వేల మంది కూలీలు పనిచేస్తున్నారు - వేసవిలో పూర్తి సౌకర్యాలు కల్పించాలి - డీఆర్డీవ పీడీ రవీందర్ రాథోడ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో 150 మంది కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని డీఆర్డీఏ పీడీ రవీందర్ రాథోడ్ అన్నారు. గురువారం రత్నాపూర్ పరిధిలోని రామగిరి ఖిల్లా లో నడుస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. 266 గ్రామ పంచాయతీ లో ఉండగా, అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు నడుస్తున్నాయన్నారు. ప్రస్తుతం 20 వేల మంది ఉపాధి కూలీలు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. కొన్ని ప్రాంతాలలో ఉపాధి వేతనం తక్కువగా వస్తుందని, ఇక్కడ పనితీరు మెరుగు పరచాలని, వేతనాలు పెరిగేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఉపాధి పని జరిగే ప్రదేశాలలో తాగునీరు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారని , ఎండ తీవ్రత తగలకుండా చిన్న డేరాలు ఏర్పాటు చేయాలనీ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లో ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. పీడీ వెంట ఏపీడీ సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్లు మల్కా అఖిలా, లింగాల సుప్రియ, ఫీల్డ్ అసిస్టెంట్ సందేవేన జ్యోతి పాల్గొన్నారు. కమాన్పూర్ మండల పరిషత్ కార్యాలయం నందు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ ఆధ్వర్యంలో మంథని క్లస్టర్ క్షేత్ర సహాయకుల సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం నందు లేబర్ మొబిలైజేషన్ సగటు వేతనం నర్సరీలపై మరియు ఉపాధి హామీ పనులపై పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సమావేశం నందు ఏపీడి సత్యనారాయణ జిల్లా అంబుడ్స్మెన్ తిమ్మరాజు శరత్, కమాన్పూర్ ఎంపీడీవో కే.శ్రీనివాస్, ఏపీవో టిఏజెఇ పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్

**- పట్టణ సి.ఐ రఘుపతి నేతృత్వంలో కేంద్ర బలగాల కవాతు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణంలో గురువారం కేంద్ర బలగాలతో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు సిరిసిల్ల పట్టణ సిఐ రఘుపతి తెలిపారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా భరోసా కల్పించడం కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని చర్యలు తీసుకుంటు న్నట్లు ఆయన వివరించారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ,పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ఆయన అన్నారు. ఓటర్లలో శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖ పై భరోసాను పెంపొందించే దిశగా సిరిసిల్ల పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ నుండి సుభాష్ నగర్, నెహ్రూ నగర్, గోపాల్ నగర్, బి.వై నగర్, సుందరయ్య నగర్, వెంకంపెట్, నేతన్న చౌక్, అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు కేంద్ర బలగాలతో పాటు జిల్లా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.ఎన్నికలను శాంతి యుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించ డమే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్‌లు పట్టణ పరిధిలో అన్ని ప్రాంతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అనంతగిరి పోచమ్మతల్లీ హుండీ లెక్కింపు.

**సూర్య, ఇల్లంతకుంట**

నేడు మండలంలోని అనంతగిరి గ్రామంలోని శ్రీ పోచమ్మ తల్లీ దేవాలయ హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి డి. వి మారుతిరావు ప్రకటన తెలిపారు.శుక్రవారం ఆలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు హుండీ లెక్కింపు ప్రారంభం అవుతుందన్నారు.

## మంత్రి పొన్నం ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, చొప్పదండి**

రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు చొప్పదండి, రుక్మాపూర్ లో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పొన్నం మొదటి సారి కరీంనగర్ నుండి ధర్మపురి పర్యటన కు వెళ్తున్న నేపథ్యంలో చొప్పదండి రుక్మాపూర్ లో సీనియర్ నాయకులు ముద్దసాని రంగన్న ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికిన అనంతరం శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి పక్షాల కుట్రలను ఎప్పటికి అప్పుడు తిప్పి కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న,మాజీ సర్పంచ్ చిలుక లింగయ్య,నీరుమెట్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన లారీ

**- త్రుటిలో తప్పిన ప్రమాదం....**

**సూర్య, శంకరపట్నం**

ఆర్టీసీ బస్సును వెనుక నుంచి లారీ ఢీ కొట్టిన ఘటన శంకరపట్నం మండలం లో గురువారం జాతీయ ప్రధాన రహదారిపై జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కరీంనగర్ 1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హుజురాబాద్ నుంచి కరీంనగర్ వైపు వస్తోంది. కేశవపట్నం గ్రామ శివారుకు రాగానే వెనకాలే హుజురాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ బస్సు వెనకాల హఠాత్తుగా ఢీ కొనడంతో , బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు భయానికి లోనయ్యా రు. త్రుటిలో పెను ప్రమాదం తప్పిందన్నారు. కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఆర్టీసీ బస్సు డ్రైవర్ లారీ డ్రైవర్ పై ఫిర్యాదు చేయగా సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించిన పోలీసులు లారీ డ్రైవర్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జెసిపి లతో అక్రమంగా వాగు ఇసుక తోడుతున్న ఇసుక దందా వ్యాపారులు

**సూర్య, శంకరపట్నం**

మండల కేంద్రంలోని కేశవపట్నం పోలీస్ స్టేషన్ ఎదురుగా కేశవపట్నం జంపన్న వాగులో అక్రమంగా ఇసుక మాఫియా దళారులు జెసిపిలతో ఇసుకను కుప్పలు కుప్పలుగా పోసి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ నగదు రూపంలో డబ్బులను సొమ్ము చేసుకుంటున్న ఇసుక దందా వ్యాపారులు. ఈ వాగు ఇసుక ప్రధాన రహదారిపై తరలిస్తున్న మాఫియా దళారులను ఏమాత్రం పట్టించుకోని పోలీసు అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న మైనింగ్ అధికారులు. వాగును గుంతలు చేయడం వల్ల వాగు పరిసరాల చుట్టూ ఉన్న రైతులు వాపోతున్నారు.

# వాహన తనిఖీలలో రూ. 3 లక్షలు పట్టుకున్న పోలీసులు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని నంది చౌరస్తా వద్ద గురువారం సాయంత్రం ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా ఎలాంటి ఆధారాలు ,పత్రాలు లేకుండా ఉన్నటువంటి మూడు లక్షల ను ద్విచక్ర వాహనంలో తరలిస్తుండగా పట్టుకొని స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సై తెలిపారు.

# బెల్ట్ షాపులపై దాడులు అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు

**- చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు**

**సూర్య కోనరావుపేట**



ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో కోనరావుపేట మండల కేంద్రంతో పాటు మల్కపేట గ్రామంలో బెల్ట్ షాపులపై గురువారం రాత్రి చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో కోనరావుపేట మండల కేంద్రంలో, మల్కపేట గ్రామంలో బెల్ట్ షాప్ లు నిర్వహిస్తున్న బోయిని నాగరాజు, కుంట వెంకటి ల వద్ద 9 వేలకు పైగా విలువగల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యం విక్రయిస్తే చట్టరీత్యా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరి వెంట ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సరిహద్దు చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన మంథని ఆర్డిఓ హనుమా నాయక్

**సూర్య మంథని**

లోక్ సభ ఎన్నికలలో బాగంగా మంథని మండలం ఎక్లాస్పూర్ లో ఏర్పాటుచేసిన జిల్లా సరిహద్దు చెక్ పోస్టు ను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్.డి.ఓ మంథని హనుమా నాయక్ తనిఖీ చేసి చెక్ పోస్టు సిబ్బందికి తగు సూచనలు జారీ చేసారు. చెక్ పోస్ట్ లో నియమించబడిన సిబ్బంది విధులలో అశ్రద్ద వహిస్తే నిభందనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతీ 8 గంటలకు ఒక టీం చొప్పున మొత్తం (3) టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి టీం లో ఒక మేజిస్ట్రేట్ స్థాయి అధికారి, ఒక హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు పోలీసు కానిస్టేబుల్ లను, 1 ఫారెస్ట్, 1 అబ్కారి పోలీసు కానిస్టేబుల్ లను షిఫ్ట్ వారిగా నియమించడం జరిగిందని తెలిపారు. భద్రతా నిమిత్తమై ప్రతీ చెక్ పోస్ట్ లో సి.సి. టి.వి. కెమెరాలను అమర్చడం జరిగిందని తెలిపారు. చెక్ పోస్ట్ సిబ్బంది జిల్లా సరిహద్దు నుండి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని మరియు రూ. 50,000 నగదు కంటే ఎక్కువగా ఉంటె సీజ్ చేయాలని, సీజ్ చేసిన నగదుకు రసీదు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. రూ. 10 లక్షల నగదు కంటే ఎక్కువ నగదు లభ్యమైనచో ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ వారికి సదరు నగదు ను అందజేసి కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సీజ్ చేసిన నగదుకు తగు ఆధారాలు, రసీదులు చూపినచో నిభంధనల క్రమము నగదు రిలీస్ చేస్తామని తెలిపారు. సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద లిక్కరు అక్రమ రవాణా చేస్తే వెంటనే సీజ్ చేసి నిభందనల మేరకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు. చెక్ పోస్ట్ లలో నియమించబడిన సిబ్బంది 24 గంటలు చెక్ పోస్ట్ లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది సదరు చెక్ పోస్ట్ ల వద్ద త్రాగు నీటి సౌకర్యం, పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు.

# న్యాయశాఖ కార్యదర్శి కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన రేండ్ల తిరుపతి ఇటీవల న్యాయశాఖ కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టగా గురువారం కలవచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామానికి చెందిన తిరుపతి ఉన్నత పదవులలో ఉండటం చాలా సంతోషకరమని, గ్రామానికి ఎంతో గర్వకారణమన్నారు . గ్రామ యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# పరీక్షా కేంద్రాలను సందర్శించిన సీపీ

**-మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా సహజంగా పరీక్షలు రాయండి - విద్యార్థులను కోరిన పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు**

**సూర్య-గోదావరిఖని:**
ఇక్కడి పదవ తరగతి పరీక్షా కేంద్రాలను గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు సందర్శించి, నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ లోని పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని స్థానిక పోలీసులను ఆదేశించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో



ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మంది గుమిగూడవద్దని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, అధికారులు ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేశాకే కేంద్రం లోపలికి అనుమతించాలని అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేందుకు క పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రాల చుట్టూ పోలీసులు తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రశ్నపత్రాలు తీసుకవెళ్ళడం, ఎగ్జామ్ పూర్తయిన తర్వాత జవాబు పత్రాలను తిరిగి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చే వరకు పోలీసు భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద కూడా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, విద్యార్థులు పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా సహజంగా పరీక్షలకు హాజరుకావాలని కోరారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్, ఇతరత్రా ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. సీపీ వెంట గోదావరిఖని ఏసిపి మడత రమేష్, వన్ టౌన్ సీఐ ఏ.ఇంద్రసేనారెడ్డి ఉన్నారు.



# ఎన్నికల దృష్ట్యా నిజాయితీ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి

**-కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్**

**సూర్య, చొప్పదండి**
కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి గురువారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేసారు.పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకున్నారు . త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. రానున్న లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేసారు. పోలీస్ అధికారులంతా నిజాయితీగా , నిస్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను ప్రతి ఒక్కరు విధిగా సందర్శించి ఏమైనా లోటు ఉన్నట్లయితే వెంటనే పై అధికారులకు తెలపాలన్నారు. రౌడీషీటర్లు , హిస్టరీ షీటర్లతో పాటుగా గతంలో ఎన్నికల సమయంలో జరిగిన గొడవల ఆధారంగా బాధ్యులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే బైండోవర్ కాబడి గడువు ముగిసిన వారిని తిరిగి బైండ్ ఓవర్ చేయాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత పోస్టులు పెట్టేవారిని సైతం గుర్తించి వారిని కూడా బైండ్ ఓవర్ చేయాలన్నారు. స్టేషన్ పరిధి లోగల సమస్యాత్మక , సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. అధికారులంతా సమిష్టిగా పనిచేసి ఎన్నికలు ప్రశాంతగా ముగిసేలా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ గౌడ్ , చొప్పదండి ఎస్సై ఉపేందర్ చారి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా వేణు

**సూర్య, హుజురాబాద్**



ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా హుజురాబాద్ పట్టణానికి చెందిన సిరిపాటి వేణు ను నియమించినట్లు పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఎస్సీ ఉప కులాల హక్కుల కోసం వేణు చేస్తున్న పోరాటాన్ని గుర్తించి ఆయనకు ఈ పదవికి ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. తనపై ఉంచిన ఈ బాధ్యతను అంకితభావంతో చేస్తానని వేణు తెలిపారు.



# గౌడ సంఘం నూతన కార్యవర్గంపై అసత్య ఆరోపణలు తగదు

**సూర్య,రాయికల్**
ఇటీవల నూతనంగా ఎన్నికైన రాయికల్ మండలం తెలంగాణ గౌడ సంఘం పై అసత్య ఆరోపణలు తగవని గౌడ సంఘం నాయకులు అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం గౌడ సంఘం నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రం జగిత్యాలలో రాయికల్ మండల నూతన సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని, జిల్లా అధ్యక్షులు డా.చంద్ర శేఖర్ సమక్షంలో నూతన కార్యవర్గం ఎన్నిక కావడం జరిగిందని, రాయికల్ మండలానికి చెందిన అన్ని గ్రామల సభ్యులు అందరం కలిసి 20 సంవత్సరాలుగా నడుస్తున్న సంఘం తమది అని,గత 2 సంవత్సరముల క్రితం మా సంఘం నుండి కొందరు సభ్యులు విడిపోయి,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం మరో సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు అని అన్నారు.మాకు వారి పట్ల ఎలాంటి సమస్యలు గాని,విభేదాలు గాని లేవు అని,వారి సంఘం కు మా సంఘం కు ఎలాంటి సంబధం లేదు అన్నారు.మేము మా గౌడ సంఘం తరుపున అనేక సార్లు ఆపదలో ఉన్న గౌడ కులస్తులను అదుకు న్నాము అన్నా రు.గాయపడిన వారికి తగిన పారితోషకం మరియు ప్రభుత్వ సహాయం మా సంఘం సభ్యుల సహాయం ఇప్పించడం జరిగినది అన్నారు. 14 గ్రామాలలో ఉన్నటువంటి గౌడ కుల సంఘాల మద్దతు అత్యధిక మెజార్టీ మాకే ఉండడం వలన తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం మా కమిటీని బలపరుస్తూ తీర్మానించడం జరిగిందని తెలిపారు.నిబద్ధతతో పని చేస్తున్న మాపై విమర్శలు మనుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉత్కం సాయ గౌడ్,కొత్త కొండ లింగం గౌడ్,నాగుల మల్లయ్య గౌడ్, బొంగోని భుమగౌడ్,జోగిన పెల్లి తిరుపతి , అల్లకొండ స్వామిగౌడ్, అల్లకొండ సాయ గౌడ్, ముత్తయ్య, వెంకన్న పాలకుర్తి రవి, బత్తిన రాజేశం, అనుపురం శ్రీనివాస్ గౌడ్,సురేందర్ గౌడ్,వెంకటేష్ గౌడ్,రాజ్ గౌడ్,శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్లకు మద్దతు ధర పై నిర్ణయం ప్రకటించాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వడ్లకు మద్దతు ధర ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర కర్షక రైతు అభివృద్ధి సమితి అధ్యక్షులు మాడుగుల ఒదేలు, కార్యదర్శి రూపురెడ్డి చంద్రారెడ్డిలు కోరారు. గురువారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వరికి 500 రూపాయల మద్దతు ధర ఇస్తామని ప్రకటించిందని, వెంటనే ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం అమలు చేయాలని వారు కోరారు. మిగతా పథకాలు ఎలాగైతే అమలు చేస్తున్నారో, మద్దతు ధరలు కూడా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు మైస మొగిలయ్య, ప్రవీణ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలంతా ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలి

**- ప్రజల భద్రతకు భరోసాగా పోలీసు కవాతు**

**- జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్**

**సూర్య, వీణవంక:**
రేపు జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలంతా తమ ఓటు ను నిర్భయంగా వినియోగించుకోవాలని జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్ అన్నారు. గురువారం వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో ఎస్ఐ తోట తిరుపతి ఆధ్వర్యంలో భద్రత దళాల జవాన్ల కవాతు నిర్వహించబడింది. ఈ సందర్భంగా జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్ మాట్లాడుతూ రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తే తమకు సమాచారం అందించాలని, ఎన్నికల నియామవళి ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని వివరించారు. ఒక పార్టీ ఇంకొక పార్టీ పై సామాజిక మాధ్యమాల్లో ఇబ్బందికర ఆరోపణలు చేసిన చర్యలు తప్పవని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకుకు విఘాతం కలగకుండ ఓటును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకొనేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జవాన్లు, పోలీసులు పాల్గొన్నారు.

# మున్సిపల్ నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు అందజేసిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య మంథని**
మంథని మున్సిపల్ అవిశ్వాస పర్వాన్ని విజయ వంతం చేసి, మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి ఎన్నికయిన చైర్మన్ మరియు వైస్ చైర్మన్ లు,కౌన్సిలర్ల ను,సహకరించిన ఇతర నాయకులను రాష్ట్ర మంత్రివర్యులు , మంథని ఎమ్మేల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అభినందించారు. హైదరాబాద్ ఆదర్శ నగర్ లోని న్యూ ఎమ్మేల్యే క్వార్టర్స్ లో జరిగిన ప్రత్యేక కార్ర్యమంలో మంత్రివర్యులు శ్రీధర్ బాబు మంథని మున్సిపల్ నూతన చైర్మన్ శ్రీమతి పెంద్రు రమాదేవి మరియు వైస్ చైర్మన్ సీపతి బానయ్య లకు, సహకారం అందించిన కౌన్సిలర్ల కు,అవిశ్వాసం మొదటి నుండి చైర్మన్ ఎన్నిక వరకు కృషి చేసిన ఇనుముల సతీష్ ,ఉప్పట్ల శ్రీనివాస్ కు అభినందనలు, శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు శ్రీధర్ బాబు మాట్లాడుతూ నూతన పాలక వర్గం సహకారంతో రాబోయే రోజుల్లో మంథనిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని,మొన్నటి పార్లమెంట్ ఎన్నికల కోడ్ కు ఒకటి రెండు రోజుల ముందే మంథని పట్టణ



అభివృద్ధి కోసం 22 కోట్ల రూపాయల నిధులు విడుదల కావడం జరిగిందని,ఎన్నికలు ముగిసిన అనంతరం పనులను యుద్ధ ప్రాతిపదికన చేసే విధంగా చైర్మన్,వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్స్ కృషి చేయాలని కోరారు.పట్టణ ప్రజలు కోరుకునే ఆదర్శ వంతమైన ,నీతిమంతమైన పరిపాలన అందిస్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట ను పెంచే విధంగా కొత్త పాలక వర్గం పరిపాలన ఉండాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు శ్రీధర్ బాబు మంథని మున్సిపల్ నూతన పాలక మండలి సభ్యులకు పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి,అవిశ్వాసం కు సంపూర్ణ మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా అవిశ్వాసం నోటీసు నుండి మొన్నటి నూతన ఛైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక వరకు దాదాపు 50 రోజుల పాటు కష్టపడి పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ కు , ఉప్పట్ల శ్రీనివాస్ కు ,ముస్కుల లోకేందర్ రెడ్డి,సంతోష్ రెడ్డి లకుమంత్రి సమక్షంలో ధన్యవాదాలు తెలిపిన శాలువా తో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు శ్రీధర్ బాబు తో పాటు పెద్దపల్లి మాజీ ఎం.పి. శ్రీమతి చెలిమల సుగుణ కుమారి ,మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పెంద్రు రమాదేవి,వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్స్ వేముల లక్ష్మి, కొట్టే పద్మ,నక్క నాగేంద్ర వి.కె.రవి, చొప్పకట్ల హనుమంతు,కుర్ర లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనుముల సతీష్ , ఉప్పట్ల శ్రీనివాస్,గుండా పాపారావు, వేముల సమ్మయ్య,కొట్టే రమేష్,నక్క శంకర్, ముస్కుల లోకెంధర్ రెడ్డి,సంతోష్ రెడ్డి, లోకే రాము,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.